# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 91 ఆదివారం , మే 03 , 2026 , పేజీలు - 12 వెల : 1 /-


# ఈ నెల 4న తెలంగాణ కేబినెట్ భేటీ

## - పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ కానున్న రాష్ట్ర మంత్రివర్గం
- రేపు మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సమావేశం
- పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం




**హైదరాబాద్ :** రాష్ట్ర మంత్రివర్గం ఎల్లుండి సమావేశం కానుంది. సచివాలయంలో ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీపై కేబినెట్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ : తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు నాలుగు మార్గాలు ప్రతిపాదనలో ఉన్నాయి. వీటిపై కేబినెట్? చర్చించి, నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఉద్యోగులు, ఫించనర్ల సమస్యలు, డిమాండ్లపై మంత్రి మండలి చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బిల్లులు 100 రోజుల్లో క్లియర్ చేయాలని భావిస్తున్న ప్రభుత్వం, అందుకు సంబంధించిన కార్యాచరణపై కేబినెట్? భేటీలో నిర్ణయం తీసుకో నుంది. పెండింగ్ డీఏలు, ప్రభుత్వం నగదు రహిత చికిత్సలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ప్రభుత ్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కొత్త ఆసరా ఫించన్లు, తెలం గాణ ఉద్యమకారుల కోసం కార్యక్రమాలు, ఇందిరమ్మ బీమా పథకం తదితర అంశాలపై కూడా నిర్ణయాలు తీసుకునే అవకా శం ఉందని సమాచారం. ఇటీవల భేటీలో తీసుకున్న కీలక నిర్ణ యాలు ఇవే : ఇటీవల జరిగిన సమావేశంలో ప్రాథమిక వ్యవ సాయ పరపతి సహకార సంఘాలకు నామినేట్ పద్ధతిన పాలక వర్గాలను నియమించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గచ్చిబౌలి స్టేడియాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అదే విధంగా ఉద్యోగులకు సంబంధి ంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్? సహా పలు కీలక అంశాలపై జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## కిందస్థాయి సిబ్బందితో

# ఫ్రెండ్లీగా ఉండండి



**హైదరాబాద్, మే 2:** ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. (శుక్రవారం) ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని సూచిం చారు. సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ప్లాంటేషన్, పరిశుభ్రత పాటించాల న్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చాము ని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లం దు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు.

## 200 ప్లస్ సీట్లతో మనమే

# గెలుస్తాం



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఈనెల 4న కౌంటింగ్ జరుగనుండటంతో కౌంటింగ్ ఏజెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారంనాడు ఆమె మాట్లాడారు. '200కు పైగా సీట్లతో మనం గెలవబోతున్నాం' అని ఈ సందర్భంగా మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ కేవలం స్టాక్ మార్గెట్‌ను మభ్యపెట్టేందుకే తప్ప మరొకటి కాదని, 2021, 2024లోనూ వాళ్లు ఇదే , ఇప్పుడు కూడా జరిగిందదేనని మ మతా బెనర్జీ వివరించారు. సీఏపీఎఫ్ దౌర నాలకు గురైన టీఎంసీ కార్యకర్తలకు రాబో యే రోజుల్లో తాము రివార్డులిస్తామని చెప్పారు.

## హైడ్రా పేదల మీదకు వెళ్తుంది

# పెద్దోళ్లను వదిలేస్తుందనడం అవాస్తవం

- సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం అక్కడ చెరువు ఉందని స్పష్టమైందని వెల్లడి
- హైకోర్టు డివిజన్ ఉత్తర్వులను పాటిస్తున్నామన్న హైడ్రా కమిషనర్
- బతుకమ్మ కుంట వివాదంపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్:** బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫొటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహనీలలో 563/–1తో బతుకమ్మ కుంట ఉందన్నారు. సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముప్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. సీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపైనా డ్రైవ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకూ హైడ్రా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందన్నారు. ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ. 80 వేల కోట్ల వరకు ఉంటుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పరిధిలో 90 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటివరకు నమోదయ్యాయని వెల్లడించారు. ఫాతిమా కాలేజ్ విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టీఎల్ డిమార్కింగ్ చేయాలని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

# బిజేపిలో చేరిన సామాజిక సేవకుడు శ్రీరామ్ వెంకటేష్








**సికింద్రాబాద్:** తార్నాకాకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీరామ్ వెంకటేష్ భారతీ య జనతా పార్టీలో చేరారు. ఈ మేరకు శనివా రం తార్నాక స్ట్రీట్ నెంబర్ 3లోని ఆయన నివా సం నుంచి దాదాపు 200 మందితో భారీ ర్యాలీ చేపట్టారు. మూడు రంగులు జెండాలు, కాషా య జెండాలతో ద్విచక్ర వాహన ర్యాలీగా బయ లుదేరి బర్కత్పురలోని బిజేపి సిటీ కార్యాలయం వరకు చేరుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో శ్రీరామ్ వెంకటేష్ బిజేపిలో చేరారు. అంతకంటే ముందుగా తార్నాకలోని తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోడీ సమర్ధవంతమైన పరిపాలనకు ఆకర్షితులమై బిజేపిలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ఇన్ని రోజులు ఒక వ్యక్తిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాననని గుర్తు చేశారు. ఇప్పటి నుండి బీజేపీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ అభివృద్ధి దిశగా పని చేస్తానని తెలిపారు.

## రుణమాఫీ చారాణ చేసి..

# బారాణ ఎగ్గొట్టింది



**సిద్దిపేట, మే2 :** రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫల మైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీ రు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రుణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు. (శనివాం ం) కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమ ంలో హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. హరీశ్‌రావు సమక్షం లో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడా రు. మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేట జిల్లాలో ఎక్కడలేని విధంగా బీరప్ప దేవాలయా న్ని అనాడు కేసీఆర్ చాలా చక్కగా నిర్మించారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్‌లో మూగజీవాలకు నీరు, గ్రాసం దొరక్క జీవాలను మేపడానికి ఎక్కడికో వెళ్తుండేవారని.. కానీ కొండపోచమ్మ , మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో నీరు, గ్రాసం కోసం వేరేవాళ్లు ఇప్పుడు మన దగ్గరకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. జీవాలకు నట్టల మందు కూడా ఇవ్వడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చేతకావట్లే దని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాం లో భూముల ధరలకు రెక్కలు రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములను కోనేవారు, చూసేవారు లేరని హరీశ్‌రావు విమర్శించారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే నెయ్యి కల్తీ


# వెల్లడించిన ఏకసభ్య కమిషన్



**తిరుమల:** తిరుమల నెయ్యి కల్తీ జరుగుతుందని తెలిసి కూడా వైఎస్సార్సీపీ హయాంలో అప్పటి టీటీడీ అధికారులు కళ్లు మూసుకున్నారని ఏకసభ్య కమిషన్ నిగ్గు తేల్చింది. నిబంధనలను మార్చడం వల్ల అనుభవం, సామర్థ్యం లేని డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని వెల్లడిం చింది. అప్పటి అధికారులు సరఫరాదారులకు అనకూలంగా వ్యవహరించి ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీ పడటంతో పాటు లడ్డూ పవిత్రతను దెబ్బతీశారని పేర్కొంది. వైఎస్సార్సీపీ హయాంలో టీటీడీలో నెయ్యి కొనుగోళ్ల కుంభకోణానికి తీవ్రమైన సంస్థాగత లోపాలు, అప్పటి అధికారుల నిర్లక్ష్యం, విధి నిర్వహణలో వైఫల్యం, టెండర్ నిబంధనల్ని, డెయిరీల తనిఖీ ల్ని ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చడం, నెయ్యిలో కల్తీ జరుగుతోందని తెలిసీ కళ్లుమూసుకుని వ్యవహరించడం ప్రధాన కారణాలుగా విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్‌కుమార్ కమిషన్ నిగ్గుతే ల్చింది. నాణ్యతా ప్రమాణాల్ని పాటించడంలో అప్పటి ఈవో, అదనపు ఈవో, సీఏవో, జనరల్ మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొంది. నెయ్యి కొనుగోళ్లకు సంబంధించి ప్రతి కమిటీలోనూ కొందరే సభ్యులుగా ఉండటం, కమిటీలోని డెయిరీ నిపుణుల్లో కొందరినే పదేపదే నియమిం చడం వల్ల పక్షపా తంతో, సరఫరాదారులకు అనుకూలంగా వ్యవహరించారని, పారదర్శకత కొరవడిందని నిర్ధారించింది. ఆహార భద్రత, ప్రజల ఆరోగ్యం రాజీ పడ్డారని పేర్కొంది. శ్రీవారి లడ్డూ ప్రసాదం పవిత్రతను దెబ్బతీశారని తెలిపింది.

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై

# పరువు నష్టం దావా



**కామారెడ్డి, మే 2:** కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డికి నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు పరువు నష్టం దావా నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని హైకోర్టు న్యాయ వాది సుమంత్ వెల్లడించారు. శనివారం మీడియాతో న్యాయవాది మాట్లాడుతూ.. కేసు వివరాలను తెలియజేశారు. గత ఫిబ్రవరి 17, 21 తేదీల్లో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ కుమారుడు ఇలియాస్‌పై అత్యాచారం కేసు ఉందని అనుచి త వ్యాఖ్యలు చేశారని, నిరాధార ఆరోపణలు చేశా రని న్యాయవాది తెలిపారు. వాస్తవాలు వక్రీకరించి తన పరువుకు నష్టం కలిగించారని, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇలియాస్ కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.

# వైభవంగా శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు.




**బిజినపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** శ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖమాసం మాసం కృష్ణ పక్షం పాడ్యమి శనివారం నాడు బిజినపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కడ్తాల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
కడ్తాల్ మండల కేంద్రంలో జిల్లా పౌరసరఫరాల శాఖ సహకారంతో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సర్పంచ్ రాయకంటి బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. సన్నగుడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తామని తెలిపారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ



ప్రోత్సాహంతో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో నిలుస్తోందని పేర్కొన్నారు.మార్కెట్ చైర్‌పర్సన్ నర్సింహ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధి బాలాజీ సింగు, డీసీసీ ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీపాటి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తాళ్ల రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యా నాయక్, వార్డు సభ్యులు భాను కిరణ్, పిఎసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, నాయకులు చందోజి, జహంగీర్ బాబా, జాంగిర్ అలీ, వెంకట్ రెడ్డి, అంజన్ రెడ్డి, రాములు, ఏపీఎం రాములు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా పాలెం వెంకన్న దేవాలయంలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు..

**--సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్న 25 మంది దంపతులు..**

**బిజినపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అలర్మెల్ మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీపరాభవ నామ సంవత్సరం శనివారం నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది కుటుంబాలు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలలో భక్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.సూక్ష్మంలో మోక్షమార్గము పొందుటకు అతి తక్కువ ఖర్చులో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించవచ్చునని భక్తులకు



తెలిపారు.కోరిన భక్తులకు ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. శ్రీబాలాజీ అన్నదాన సత్రంవారి ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ చేసినట్లు డాక్టర్ పి.గోపాల్,శేఖర్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు జయంత్,ఆలయ సిబ్బంది బాబయ్య,ఆర్ శివ కుమార్, భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎం. రామదుర్గా రెడ్డి.

**- ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారితో మర్యాదపూర్వక భేటీ.**
**- పట్టణ అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచన.**



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**
దేవరకొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా నేడు పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎం. రామదుర్గా రెడ్డి గారు దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం... దేవరకొండ పట్టణ ప్రజలకు మెరుగు సేవలు అందించడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు.

# కార్మిక పోరాటాలకు స్ఫూర్తి .. మేడే

**--తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ సిపిఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్**

**తెల్కపల్లి: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
మండలం గౌరెడ్డి పల్లి గ్రామంలో సిపిఐ తెల్కపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా మేడే జెండా పతాకాన్ని ఆవిష్కరించిన.సూర్య శంకర్ గౌడ్ అనంతరం సిపిఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మరియు టెన్త్ క్లాస్ ఫస్ట్ సెకండ్ మార్కులు సాధించిన విద్యార్థులకు శాల్వలతో సత్కారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1886 మే 1 కార్మికుల పని గంటల తగ్గింపు పోరాటంలో అమెరికా చికాకు నగరంలో పోలీసులకు లాఠీలకు తూటలకు కార్మికుల బలైపోయారు, వాపోయారు,141 వ మేడే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ లు తీసుకొచ్చి రావడం జరిగింది, తక్షణమే 29 చట్టాలను కొనసాగించాలని కార్మికులు, కర్షకులు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికిభర్తీ చేయాలని ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్



శాతం పెంచాలని కార్మికులకు భరోసా ఇవ్వాలని మే డే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయాలని తెలిపారు, లేనియెడల కేంద్ర ప్రభుత్వంపై రాజులేని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి నరేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ శిరీష ఈశ్వర్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి జి శంకర్ దస్తగిరి వి నరేందర్ రెడ్డి మల్లేష్ కర్ణాకర్ లక్ష్మణ్ గ్రామపంచాయతీ వర్కర్స్ ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# నేరేడుగోమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ పాప నాయక్ పుట్టినరోజు వేడుకలు - ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**నేరేడుగోమ్ము భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య** మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వి. పాప నాయక్ గారి జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు, గిరిజన ముద్దుబిడ్డ నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పాప నాయక్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పాప నాయక్ గారిని శాలువాతో ఘనంగా.సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాప నాయక్ గారు చేస్తున్న కృషి అభినందనీయమని, వారు నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారుపాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ కార్యక్రమంలో నేరేడు గుమ్ము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకాసని కృష్ణయ్య గారు, దేవరకొండ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొర్ర రామ్సింగ్ నాయక్ గారు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వి. రమేష్ నాయక్ గారు, చిత్రియాల మాజీ సర్పంచ్ రంగయ్య గారు, పార్టీ నాయకులు నాగేష్ మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కి వినతి పత్రం

**తెలకపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా తెలకపల్లి తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ భారతి మేడానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ వినతి పత్రం అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్న మరియు వరి పంటను కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని వారు అన్నారు. అదేవిధంగా అనేకచోట్ల మొక్కజొన్న వరి ఇతర పంటలు కొనుగోలు ఆలస్యం కావడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా గోన సంచులు కొలత మరియు రవాణా సమస్యలు ఇతర కారణాల వలన కొనుగోలు అక్రమంగా జరగడం లేదు దానికి గిడ్డంగులు లేవని మరియు లారీలు లేవని ధాన్యాన్ని కొనుగోలు నిలిపివేశారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించాలి రైతులని




ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతిలో కమిటీలు ఎన్నికలు నిర్వహించాలని డిమాండు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ మరియు యువజన సంఘం జిల్లా అధ్యక్షులుదేశామోని ఆంజనేయులు రైతు సంఘం మండల కార్యదర్శి నరేందర్ రెడ్డి మరియు రైతు సంఘం నాయకులు బుగ్గ స్వామి లక్ష్మణ్ శివ కేశవ వెంకటేష్ నిరంజన్ వి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మీ హయాంలో రైతులకు ఏమి చేశారు?

**పాలకుర్తిలో మక్కల కొనుగోళ్ల పై ప్రతిపక్షాల చేస్తున్న దుష్ప్రచారంపై మార్కెట్ చైర్మన్ మంజుల భాస్కర్ ఘాటు ప్రశ్న**

**భవిష్యత్ ప్రజాపాలన మే 02 పాలకుర్తి:**
మార్కెట్ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ నాయక్ ఘాటుగా స్పందిస్తూ, మాటలు కాదు... పని ముఖ్యం. రైతుల కోసం పనిచేసినవారే నిజమైన నాయకులు అని వ్యాఖ్యానించారు
పాలకుర్తిలో మక్కల కొనుగోళ్ల విషయంలో ఇప్పుడు స్పష్టమైన తేడా కనిపిస్తోంది. కానీ ఒక ప్రశ్న మాత్రం ప్రజల్లో గట్టిగా వినిపిస్తోంది -- పాలకుర్తిలో మీరు మంత్రిగా ఉన్నప్పుడు ఈ రైతుల కోసం ఏమి చేశారు? ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు?మీ హయాంలో జూలై దాకా ధాన్యం తరలించని దుస్థితి




నెలకొని, రైతులు నష్టపోయిన సందర్భాలు అందరికీ గుర్తున్నాయి. రైతులు దళారుల చేతిలో మోసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పట్లో రైతుల బాధలపై ఎవరూ స్పందించలేదు.కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రైతులు నష్టపోకూడదనే సంకల్పంతో ముందుకు వచ్చి, నియోజకవర్గంలో మూడు మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించారు. ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేస్తుండడంతో రైతులు దళారుల దోపిడీ నుంచి బయటపడుతున్నారు.ఇప్పుడైతే పాలకుర్తి నియోజకవర్గం జనగాం జిల్లాలో మక్కల కొనుగోళ్లలో టాప్‌లో నిలవడం విశేషం. ఇది ఎవరి పనో ప్రజలు స్పష్టంగా గుర్తిస్తున్నారని తెలిపారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**- రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలనతో దేశంలో ముందంజలో తెలంగాణ రాష్ట్రం..!**





దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి

ఈ రోజు రాష్ట్రం మొత్తం ప్రభుత్వం నిర్వహించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గం సమావేశంలో" పాల్గొని రెండున్నర సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులు మరియు కొత్తగా పేర్లు జతపరిచినవి మొత్తం కలిపి 33927 కొత్త రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వంలో ఇచ్చినాము. 5767 కళ్యాణలక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశాము. నియోజకవర్గం వ్యాప్తంగా 200 యూనిట్లలోపు ఉచితంగా కరెంటు వాడుకునే 32036 పేద కుటుంబాలు.. వీరందరి కరెంటు బిల్లు ప్రభుత్వమే భరిస్తుంది. ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షల రూపాయలతో ఇప్పటికే 3095 ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్నారు. మహిళలు బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు వారి టికెట్ ప్రభుత్వమే భరిస్తుంది. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసుకొని అందులోని కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రేవంతన్న ప్రభుత్వం. రేషన్ కార్డు ఉన్న కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ భీమా జూన్ 2వ తారీఖు నుండి అమలు చేస్తున్నాం. ఈ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పోలీసు శాఖ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు వాహనదారులు హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ పెట్టకుండా మరియు మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు అన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్, ఉపసర్పంచులు మరియు ప్రజలు పాల్గొన్నారు..

# ఘనంగా కొండపల్లి శ్రీను కుమార్తె వివాహ వార్షికోత్సవం - పాల్గొన్న కౌన్సిలర్ రుప్లానాయక్



దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య

దేవరకొండ మండల కేంద్రంలోని 16వ వార్డులో సందడి నెలకొంది. వార్డుకు చెందిన ప్రముఖులు కొండపల్లి శ్రీను కుమార్తె వివాహ వార్షికోత్సవ వేడుకలు స్థానికంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్లానాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వార్డు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, యువ దంపతుల జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కుటుంబ సభ్యులు మరియు వార్డు ప్రజలు పాల్గొని దంపతులకు శుభాశీస్సులు అందజేశారు.

# ఇచ్చిన హామీకి న్యాయం చేసిన బద్దం హరిత కృష్ణారెడ్డి

**ట్రాన్స్ఫార్మర్ మార్పుతో సమస్యలకు ముగింపు**

టంగుటూరు మే 02 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-

శంకర్ పల్లి మండలం టంగుటూరు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సురగళ్ళ బాలయ్య ఇంటి సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి చెక్ పెట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ స్వంత నిధులతో సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి ట్రాన్స్ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి మార్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొని సర్పంచ్ గారి నిర్ణయాన్ని





అభినందించారు. ఇచ్చిన మాట నిలబెట్టిన నాయకత్వంగా గ్రామంలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# కాలానుగుణంగా వ్యాధులపై పరివేక్షించాలి.జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశం....





నాగర్ కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశాన్ని శనివారం నాడు పాత కలెక్టరేట్ ఆరోగ్య భవనంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సమీక్షా నిర్వహించారు.ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ కాలానుగుణంగా వ్యాధులపై పర్యవేక్షించాలని ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ జ్వరపిడిత రోగులలకు రక్త పూతల సేకరణ చేయాలని ఆదేశించారు. వైద్యులు సూచించిన ల్యాబ్ పరీక్షలకు రక్తం సేకరించి అవసరమైన పరీక్షలకు తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ కు పంపాలని సూచించారు.రోగుల పట్ల సత్ ప్రవర్తన కలిగి ఉండాలని,వారికి అవసరమైన ల్యాబ్ పరీక్షలు చేసి రిపోర్ట్ అందజేయాలని సూచించారు.ప్రతి ఒక్కరి వివరాలు రికార్డులు నమోదు చేసి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మలేరియా ల్యాబ్ జిల్లా ఇన్చార్జ్ పి.కళ్యాణ్ కృష్ణారావు,ఆరోగ్య విస్తీర్ణ అధికారి టి.పర్వతాలు, జిల్లాలో ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# TGEJAC సమావేశం మే 5న ఉద్యోగ జేఏసీ తలపెట్టిన నిరాహార దీక్ష విజయవంతం చేయండి

నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :

జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) చైర్మెన్ బావండ్ల వెంకటేష్ గారి ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం ప్రాంగణంలో రాష్ట్ర టీజీఈజెఎసి మే 5వ తేదీన ఉద్యోగులకు సంబంధించి 64 డిమాండ్ల సాధన కోసం నిర్వహించ తలపెట్టిన నిరాహార దీక్షకు నాగర్ కర్నూల్ జిల్లా సన్నాహక సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు నెరవేరేవరకు ఉద్యమం కొనసాగుతుందని జేఏసీ సభ్యులు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి,ఐడిఓసి కార్యాలయం ముందు భాగంలో మే 5వ తేదీన మంగళవారం నాడు ఉదయం 10:30 నుండి సాయంత్రం వరకు నాగర్ కర్నూల్ లో నిర్వహించే ఒకరోజు నిరాహార దీక్షకు జిల్లా జేఏసీ సభ్యుల ఆధ్వర్యంలో నోటీసు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీజీ జెఎసి అడిషనల్ సెక్రెటరీ జనరల్ సత్యనారాయణ రెడ్డి,డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎండి షర్ఫుద్దీన్, కో చైర్మన్లు కే శ్రీధర్ రావు, సిహెచ్ వెంకటప్ప, భగవేనీ నరసింహ,లక్ష్మీ నరసింహారావు,వివిధ సంఘాల సభ్యులు లక్ష్మీనారాయణ, గోదా రాజు,రవీందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,యూనస్, మలిపెద్ది సురేష్ కుమార్,జీ.కే. వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లించండి



నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సార్వత్రిక విశ్వవిద్యాలయం కి సంబంధించి డిగ్రీ 2, 4, 6 సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన ఫీజు నోటిఫికేషన్ విడుదలైందని పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మే 19 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రం సమన్వయకర్త అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం 6వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 14 నుంచి 19 వరకు, 4వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 21 నుంచి 28 వరకు, 2వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 30 నుంచి జూలై 6 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు.అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. మరింత సమాచారం కోసం నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

# ఆలేరు గ్రామంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**--కార్మికుల శ్రమను దోచుకుంటే సహించం సిపిఐ జిల్లా నాయకులు సూర్య శంకర్ గౌడ్.**



నాగర్ కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జిల్లా తెలకపల్లి మండలం ఆలేరు గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా నాయకులు సూర్య శంకర్ గౌడ్, హాజరై పతాకావిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా ఆలేరు గ్రామంలో గత 25 సంవత్సరాల నుంచి నీడాంబరంగాజరుపుకుంటున్నటువంటి ఉత్సవాల భాగంగానే ఈరోజు మేడే ఉత్సవాలను జరుపుకుంటున్నాం ఆలేరు గ్రామంలో భూస్వాములు పెత్తందారులకు వ్యతిరేకంగా ఎర్రజెండా పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఎంతోమంది ఎన్నో పార్టీలు పిట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చి ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని తరువాత వాళ్ళ వైపే చూడని నాయకులు ఎంతో మంది ఉన్నారని ఆయన విమర్శించారు. అలాకాకుండా నిజమైన నాయకత్వంతో కూడిన ఎర్రజెండా సిద్ధాంతకర్తలు ఏ పార్టీలో ఉన్న ఏ వర్గానికి సంబంధించిన ఏ మతానికి సంబంధించిన కూడా వారి సమస్య అందరి సమస్యగా భావించి నిజాయితీగా పరిష్కరించేటువంటి ప్రయత్నం చేస్తారని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామ యువకులు సాల్వలతో సన్మానం చేశారు. అనంతరం ఏ గ్రామంలో లేని హమాలీ సంఘం ఆలేరు గ్రామంలో అమాలి కార్మికులు అంచెలంచెలుగా చైతన్యవంతులుగా మెరుగైన జీవనం కొనసాగించాలని వారికి కూడా యువకులు సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకట్ స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు డి అంజి సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి దంతెల సీతయ్య. గ్రామ సర్పంచ్ టి ఆనంద్ ఉప సర్పంచ్ కే మల్లేష్, మాజీ సర్పంచ్ మారుపాకుల వెంకటరమణ గౌడ్, మాజీ ఎంపిటిసి జింకల ఈశ్వరయ్య, ముదిరాజ్ యువజన నాయకులు దొండ శంకర్ ,దేగరాజు కోచ్ మల్లేష్, దంతల మల్లేష్, రజక సంఘం గ్రామ అధ్యక్షులు ఎస్ నవీన్,ఆదర్శ యూత్ యువజన నాయకులు జార్జ్ రమేష్, మేస్త్రి సంగం అధ్యక్షులు డి రామస్వామి, గీత కార్మికులు చంద్రయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ లో మే 04 నుంచి డివిజన్ స్థాయి 'ప్రజావాణి' ప్రారంభం




**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**

దేవరకొండ రాజస్వ మండలాధికారి కార్యాలయంలో ఈ నెల 04వ తేదీ (సోమవారం) నుండి ప్రతి సోమవారం డివిజన్ స్థాయి 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి తెలిపారు.ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో డివిజన్ స్థాయికి చెందిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉంటారు. కావున, దేవరకొండ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించి ఏవైనా విన్నపాలు లేదా అర్జీలు ఉంటే నేరుగా వచ్చి అధికారులకు సమర్పించవచ్చని ఆయన కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## గుడిపల్లిలో మోటార్ల దొంగల ముఠా అరెస్ట్



**గుడిపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

అన్నదాతల కష్టాన్ని దోచుకుంటున్న మోటార్ల దొంగల ముఠాను గుడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొన్ని రోజులుగా పీఏ పల్లి, గుడిపల్లి మండలాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ముగ్గురు నిందితులు పోలీసుల వలలో చిక్కారు.దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, ఏప్రిల్ 25న గణపురం గ్రామంలో ఒక రైతు పొలంలో మోటార్ దొంగతనం జరగడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈరోజు పూర్ణ మేకల వారి గూడెం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన చంద్రయ్య, గిరి, కొండలు అనే ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో నిందితులు మద్యానికి బానిసై, తమ వ్యక్తిగత ఖర్చుల కోసం ఎస్ఎల్బీసీ కాలువ పరిసర ప్రాంతాల్లో మోటార్లను దొంగిలించి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం 14 మోటార్లను రికవరీ చేశారు. ముద్దాయిలను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న కొండమల్లేపల్లి సీఐ నవీన్, గుడిపల్లి ఎస్సై నర్సింలు మరియు పోలీసు సిబ్బందిని డిఎస్పి అభినందించారు. కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన కరుణాకర్, ఏడుకొండలు, శేఖర్లను ప్రత్యేకంగా ప్రశంసించారు...

## పులిమామిడిలో అనుమానాస్పద మృతి... గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**

కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమామిడి గ్రామంలో శనివారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది. కోట మైసమ్మ ఆలయం సమీపంలో ఒక మగ వ్యక్తి శవం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించగా, సుమారు 55 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. స్థానికుల ద్వారా సేకరించిన వివరాల ప్రకారం, మృతుడు వెంకటయ్య చారి ఏ పెంటయ్య చారి (60), స్వగ్రామం ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడిగా గుర్తించారు.గత కొన్నేళ్లుగా పులిమామిడి మరియు పరిసర ప్రాంతాల్లో రోడ్డు పక్కన భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, మద్యం సేవించే అలవాటు ఉండేదని తెలిసింది. మృతునికి బంధువుల వివరాలు తెలియవని, మానసిక స్థితి కూడా సరిగా లేదని స్థానికులు తెలిపారు. అదనంగా, అతనికి అప్పుడప్పుడు ఫిట్స్ వచ్చే సమస్య ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని గుర్తింపునకు వీలుగా ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.మృతుని గురించి ఎవరైనా సమాచారం తెలిసినవారు వెంటనే కందుకూర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రాత్రి 11 గంటలకు గర్భిణీ స్త్రీ కి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ వాజీద్

**--అరుదుగా దొరికే బి నెగటివ్ 32 వ సారి రక్తదానం**

**--యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు**



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**

డెలివరీ కోసం వెళ్లిన గర్భిణీకి రక్తదానం చేసి ప్రాణాలకు ఊపిరి పోశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాలోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన మానస డెలివరీ కోసం శ్రీ వీణా హాస్పటల్ లో వెళ్లగా డేలీవరి చేయాలంటే వెంటనే అరుదుగా దొరికే బి. నెగటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధాంచడంతో బ్లడ్ బ్యాంకు లో ఎక్కడ లేకపోవడంతో డెలివరీ ఆపద సమయాన యువకులు గోపాల్ పేట మండలం యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ వాజీద్ కి సమాచారం ఇవ్వడంతో వెంటనే మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి తల్లి బిడ్డల ప్రాణాల్ని కాపాడటం జరిగింది.మానవత్వంతో స్పందించి ఆరుదగుగా దొరికే బి నెగటివ్ 32 వ సారి రక్తదానం చేసిన వాజీద్ కు యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు అలాగే కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఫౌండర్ కాగితాల మధు మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన యువతీ,యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు.కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ గోపాలపేట మండలం అధ్యక్షులు వాజీద్,నాగర్ కర్నూల్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ మహేందర్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కిచెన్ ప్లాట్‌ఫాం కింద శవం.. ఐదు నెలల తర్వాత వీడిన మిస్టరీ

**- మద్యం మత్తులో స్నేహితుడి హత్య.. అద్దె ఇంట్లోనే సమాధి చేసిన నిందితుడు..**



**సికింద్రాబాద్,మే2(భవిష్యత్ ప్రజాపాలన ):**

నగరంలో సంచలనం సృష్టించిన వంటగదిలో శవం కేసు మిస్టరీని నెరెడ్ మెట్ పోలీసులు ఛేదించారు. తన భార్య పట్ల అసభ్యకరంగా మాట్లాడటాన్ని సహించలేక మద్యంమత్తులో ఆవేశా నికి గురైన వ్యక్తి స్నేహితుడితో గొడవ పడి అతన్ని హత్య చేశాడు. ఎవరికీ అనుమానం రాకుండా కిచెన్ ప్లాట్ ఫాం కింద సమాధి కట్టి గత ఐదునెలలుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా,కొం డ పాక మండలం, సిరిజనగండ్ల గ్రామానికి చెందిన గవ్వల మల్లేష్(47) ఉపాధికోసంనగరానికి వచ్చి నేరెడ్మెట్ జే.కే కాలనీలో అద్దె ఇంట్లో ఒంటరిగా నివాసముంటూ ప్లంబర్ పనులు చేస్తూ జీవనం సాగి స్తు న్నాడు. అలాగే మహబూబ్నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం,లాల్కోట గ్రామానికి చెందిన కంచి వెంకట రా ములు (47) ఉపాధి కోసం నగరానికి వచ్చి మౌలాలి హెచ్బీ కాలనీలో నివాస ముం టూ కూలి పను లు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కాగా ఇద్దరు కూడా భార్యలతో కొడవ పడి కుటుంబాలకు దూరమై ఒంటరి జీవితాన్ని గడుపు తున్నారు.కూలి పనులకు వెళ్లే క్రమంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడటంతో తరచూ కలి సి మద్యం సేవిం చేవారు. ఇదే క్రమంలో గత ఏడాది డిసెంబర్ 15న ఇద్దరూ హెచ్‌బీ కాలనీ లేబర్ అడ్డా వద్ద కలు సుకుని పని దొరకకపోవడంతో మ ద్యం సేవించారు. అనంతరం మల్లేష్ ఇంటికి వెళ్లి మళ్లీ మద్యం తా గుతూ ఉండ గా రాములు మల్లేష్ పట్ల, అత ని భార్య పట్ల అసభ్యకరంగా మాట్లాడాడు. ఈ క్రమంలో మల్లే ష్ వ్యక్తిగత విషయాలపై రాములు చేసిన కొన్ని అనుచిత వ్యాఖ్యలు ఇద్దరి మధ్య ఘర్షణకు దారితీశాయి. తీవ్ర కోపానికి గురైన మల్లేష్, కర్రతో రాములు తలపై బలంగా బాదడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

**కిచెన్ప్లాట్ పామ్లో ఇటుకలతో సమాధి కట్టి..**

హత్య తర్వాత భయాందోళనకు గురైన నిందితుడు, శవాన్ని బయటకు తరలిస్తే దొరికిపోతానని భావించాడు. పక్కా పథకం ప్రకారం.. శవం కాళ్లు, చేతులు తాడుతో కట్టేసి, వంటగది ప్లాట్‌ఫాం కింద ఉన్న ఖాళీ ప్రదేశంలో ఉంచాడు. దానిపై ఇటుకలతో గోడ కట్టి ఎవరికీ అనుమానం రాకుండా సిమెంట్ పూశాడు. కొద్దిరోజుల తర్వా త కుళ్లిన వాసన రావడంతో భయపడి ఇంటికి తాళం వేసి పరారయ్యాడు. కాగా మల్లేష్ సొంత కూతురు పైనే అత్యాచారానికి పాల్పడగా అతనిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు జైలుకు పంపారు. జైలు నుంచి వచ్చాక నగరంలో ఒంటరిగా ఉంటూ తాపీపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**వెలుగులోకి వచ్చింది ఇలా....**

ఈ ఘటన ఏప్రిల్ 17న వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ నుంచి ఇంటి అద్దెదారుడు కనిపించకపోవడంతో ఇంటి యజమాని పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించినా ఫలితం కనిపించలేదు. దీంతో ఇంటి యజమాని వేరే కుటుంబానికి అద్దెకు ఇచ్చాడు. అద్దెకు వచ్చిన వారు ఇంటిని శుభ్రం చేసే క్రమంలో కిచెన్నుంచి దుర్వా సన రావడం గమనించి ఓనర్కు విషయం చెప్పారు. ఇంటి యజమాని ఫిర్యాదులో ఘటనా స్తలానికి చేరు కు న్న పోలీసులు వంటగది ప్లాట్‌ఫాం కింద తవ్వి చూడగా కుళ్లిన స్థితిలో ఉన్న అస్థిపంజరం బయట పడింది. దీంతో డెడ్బాడీని గుర్తించేందుకు నానా తంటాలు పడినపోలీసులు లేబ ర్ అడ్డాలో పనిచేసే కూలీలను ఒక్కొక్కరిని పిలిచి విచారించగా అందులో రాములు మిస్సయినట్లు గుర్తిం చా రు. ఆరా తీయగా రాములు, మల్లేష్ ఇద్దరు కలిసి మద్యం సేవించే విషయాలు బయట పడటంతో ఆ కోణం దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు మల్లేష్ను జగిత్యాలలో అరెస్టు చేసి నగరానికి తెచ్చి రిమాండ్కు తరలించినట్లు డీసీపీ శ్రీధర్ తెలిపారు. కాగా మల్లేష్ సొంత కూతురు పైనే అత్యాచారానికి పాల్పడగా అతనిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు జైలుకు పంపారు. జైలు నుంచి వచ్చాక నగరంలో ఒంటరిగా ఉంటూ తాపీపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు డీసీపీ తెలి పారు.ఈ సమావేశంలో మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి రెడ్డి, సీఐ సందీప్ కుమార్; డీఐ శ్రీనివాస్, ఎస్ఐ అవినాష్ పాల్గొన్నారు.

# పాతబస్తీ విద్యార్థుల కోసం అతి త్వరలో ఇంటి గ్రేటెడ్ ఎడ్యుకేషనల్ క్యాంపస్ పనులు ప్రారంభం

**- హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ**





**చార్మినార్, మే 2 (భవిషత్ ప్రజాపాలన )**

పాత బస్తి విద్యార్థుల కోసం ఫరూక్ నగర్లో రూ.200 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఇంటి గ్రేటెడ్ ఎడ్యుకేషనల్ క్యాంపస్ ను అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి అన్నారు. హాఫీజ్ బాబానగర్ కోహినూర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా శనివారం చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం లోని హాఫీజ్ బాబా నగర్ కోహినూర్ ఫంక్షన్ హాల్ లో బండ్లగూడ మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ...చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసి ప్రత్యేక చొరవ తో నియోజకవర్గం లో అన్ని విధాలా అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చేశారన్నారు. ప్రతి రోజూ పాత బస్తి నుంచిహై టెక్ సిటీ నగరం లోని వివిధ ప్రాంతాలకు నలభై వేల మంది వెళుతున్నారని, పాతబస్తీ ప్రజల కోసం దారుల్ షిఫా నుంచి చాంద్రాయణ గుట్ట వరకు త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఎల్ బి నగర్ నుంచి ఓవైసి చౌరస్తా హాఫీజ్ బాబా నగర్ చాంద్రాయణగుట్ట , బండ్ల గూడా మైలార్ దేవ్ పల్లి ఆరామ్ ఘర్, వరకు మరో మెట్రో రైలు పనులకు శంకుస్థాపన జరుగనుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, ప్రజలు లబ్ది పొందుతున్నరన్నారు. అనంతరం బండ్లగూడ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మిధాని బస్సు డిపో నుండి ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద 84 లక్షల 69 వేల 56 రూపాయలు ఖర్చు పెట్టిందన్నారు. 29721 మంది పెన్షన్ ల ద్వారా లబ్ది పొందుతున్నారని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు 33,568 జారీచేశారని తెలిపారు. 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ పథకం కింద 22,819 వినియోగదారులు లబ్దిపొందుతున్నారన్నారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 500 రూపాయలు చొప్పున 20,312 మంది కి, కళ్యాణ లక్ష్మి 656, షాది ముబారక్ 6801 మంది లబ్ది పొందారని తెలిపారు. రోడ్ల విస్తరణ మరమ్మతుల కోసం రూ. 739 కోట్ల రూపాయలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 19.24 కోట్లు, డిలైటింగ్ పనుల కోసం 247 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల గూడా తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, చాంద్రాయణగుట్ట డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సురేందర్,ఆర్ ఐ రాహుల్, సర్కిల్ రెండు పౌరసరఫరా శాఖ అధికారి సురేందర్, ఆరోగ్య శ్రీ డీఎం పాషా, చాంద్రాయణగుట్ట జీహెచ్ ఎంసి డీసీ సురేందర్, సివిల్ సప్లయ్ ఏ ఎస్ఓ సురేందర్, విద్యుత్ శాఖ డీఈ రాజు, మాజీ కార్పొరేటర్లు సలీమ్ బేగ్, ఫాహద్ బిన్ అబ్దాడ్, వహబ్, హాఫిజ్ పటేల్, అబ్దుల్ రెహమాన్ షా, రెహమాన్, ముజిబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి విద్యానిలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భవిష్యత్ ప్రజాపాలన మే 02 పాలకుర్తి:**

ప్రగతి విద్యా నిలయం 2009-10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎ కన్వెన్షన్ హాల్ లో అత్యంత ఉత్సాహం గా,వైభవంగా సందడిగా జరిగింది. సుమారు 16ఏళ్ల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకున్న విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.




**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

- గురువందనం:లి తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు సాదరంగా ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు. గురువుల దీవెనలే తమ నేటి విజయాలకు పునాది అని కొనియాడారు.
- జ్ఞాపకాల పల్లకి:లి పాఠశాల రోజుల్లో జరిగిన అల్లరి, ఆటపాటలు మరియు పరీక్షల సమయం నాటి తీపి గుర్తును అందరూ పంచుకున్నారు.
- ప్రస్తుత ప్రస్థానం:లి వివిధ రంగాలలో (సాఫ్ట్‌వేర్, వైద్యం, వ్యాపారం, ప్రభుత్వ సేవలు) స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ విజయగాథలను తోటి మిత్రులతో పంచుకుని ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు.
- సేవా కార్యక్రమాలు:లి పాఠశాల అభివృద్ధికి మరియు ప్రస్తుత విద్యార్థుల ప్రయోజనార్థం తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆనాటి ఉపాధ్యాయ బృందం మరియు 2009-10 బ్యాచ్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రోజంతా ఉల్లసభరితంగా సాగిన ఈ వేడుక విందు వినోదాలు, గ్రూపు ఫోటోలతో ఎంతో ఉలా ్లసంగా ముగిసింది.కార్యక్రమంలో ఉపాధ్యాయుని - ఉపాధ్యాయులు 2009-10 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు..

# కులగణన ప్రకటించాకే ప్రధాని తెలంగాణలో అడుగు పెట్టాలి

**- : అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్**



**ఖైరతాబాద్; మే 02 (భవిషత్ ప్రజాపాలన ):** దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపడతామని హామీ ఇచ్చి మోసం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను అడ్డుకుంటామని అఖిలపక్ష పార్టీలు , బీసీ సంఘాల నేతలు హెచ్చరించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ నేతలు మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, సిపిఎం జాన్ వెస్లీ తదితరులు హాజరై మాట్లాడారు..కులగణనపై స్పష్టమైన హామీ ఇవ్వకుంటే బిజెపిని 'బీసీ ద్రోహుల పార్టీ'గా ప్రకటిస్తామని హెచ్చరించారు.70 కోట్ల మంది బీసీల ఆకాంక్షలను బిజెపి తొక్కిపెడుతోంది అని అన్నారు .బీహార్ ఎన్నికల ముందు కులగణన అన్న ప్రధాని, ఇప్పుడు మొండిచేయి చూపారని విమర్శించారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ, మహిళా బిల్లులో సబ్ కోటా ఇచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా నల్లజెండాలతో భారీ నిరసన ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించారు. బిజెపి నిర్వహిస్తున్నది 'జనాగ్రహ సభ' కాదు, అది 'బీసీల దగ సభ' అని మండిపడ్డారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. సకల జనుల సమ్మె స్ఫూర్తితో కేంద్రంపై తిరగబడాలని, అసెంబ్లీ తీర్మానించిన 42% రిజర్వేషన్ల బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని కోరారు. బీసీ ప్రధాని అని చెప్పుకుంటూనే, బీసీలను అన్ని రంగాల్లో అణచివేస్తున్నారని విమర్శించారు.ప్రధాని పర్యటన వేళ ఢిల్లీకి సెగ తగిలేలా నిరసనలు ఉధృతం చేస్తామని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.బీసీల హక్కుల కోసం ఈ నెల 9వ తేదీ నుండి తాను ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు ప్రకటించారు.ఈ సమావేశంలో ఇందిరా శోభన్, గుజ్జ కృష్ణ, ప్రొఫెసర్ మల్లేశ్వర్, తాటికొండ విక్రమ్ గౌడ్ తదితర బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా: అమ్మ చారిటబుల్ ట్రస్ట్..




**భవిష్యత్ ప్రజాపాలన మే 02 పాలకుర్తి:** జనగామ జిల్లా: పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన యాట సరిత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం,నిత్యావసరాలు,కూరగాయలను అందజేశారు.ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ మాట్లాడుతూ చిన్నవయసులో తల్లిని కోల్పోవడం బాధాకరమని, పిల్లలకు ట్రస్ట్ నుండి పూర్తి సహకారం ఉంటుందని,పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన తాల్లపెల్లి గీతా రమేష్ గారికి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం... విద్యార్థుల్లో అవగాహన జ్వాల




**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన** ఆమనగల్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల నియంత్రణపై అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను అప్రమత్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆమనగల్లు ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. "మాదకద్రవ్యాలు జీవితాన్ని చీకటిలోకి నెడతాయి... కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టేస్తాయి" అంటూ అధికారులు హెచ్చరించారు. చిన్నచిన్న పార్టీల పేరుతో మత్తు పదార్థాలకు బానిసైతే భవిష్యత్తు నాశనమవుతుందని సూచించారు.విద్యార్థులు కొత్త స్నేహితులపై జాగ్రత్తగా ఉండాలని, మంచి చెడు తేడాను గుర్తించే బాధ్యత తమదేనని వివరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనపై నిత్యం దృష్టి పెట్టాలని, వారి బ్యాగులు, జేబులు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇళ్లలోనే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని, అవసరమైతే వీడియోల ద్వారా పిల్లలకు చూపించి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచాలని కోరారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమాచారాన్ని అందించాలని, అవసరమైతే స్పాట్ టెస్ట్ కిట్లతో యూరిన్ పరీక్షలు నిర్వహించి 24 గంటల్లో డ్రగ్స్ వినియోగాన్ని నిర్ధారిస్తామని తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగంపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మానుష ప్రదేశాలు, వెంచర్లు, ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్‌లలో తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని, హుక్కా సేవనం, అనుమతి లేని మద్యం పార్టీలపై కూడా చట్టరీత్యా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ అరుణ్ కుమార్, ఎస్ఐ స్వప్న, ఎస్ఐ చెన్న గౌడ్, హెచ్‌సీ శ్రీను, ఈసీ శివ ప్రసాద్, లింగం, సాయి శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రాంనగర్ కాలనీ హిందూ సమ్మేళనం

**--ప్రతి హిందువు సంఘటితంగా ఐక్యతగా మెలగాలి...**






**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జిల్లా కేంద్రంలోని కాలనీలో శనివారం నాడు జరిగిన రాంనగర్ బస్తి హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భూమనందగిరి స్వామి, ముఖ్య వక్తగా అప్పల ప్రసాద్, మహిళా వక్తగా పబ్బ శారద మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు సుంకర అలివేల, జయప్రకాష్ నారాయణ చారి హాజరై ప్రసంగించారు. రాష్ట్రీయ సాయం సేవక్ సంఘం శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం హిందూ ఐక్యతకు సూచిక అన్నారు.మహిళా వక్త పబ్బ శారద మాడ్లా డుతూ పర్యావరణ విశ్లేషణ చేశారు.పుడమిని సంరక్షణ మన ధ్యేయం అన్నారు. ప్లాస్టిక్ వస్తువులు తగ్గింగి పర్యావరణ సంరక్షణ చేయాలన్నారు.సమిష్టి కుటుంబ ఎంతో అవసరమణి అన్నారు. స్త్రీ శక్తి బలోపేతం చేయాలని అన్నారు. అనంతరం ప్రజలందరికీ భోజనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సమ్మేళన అధ్యక్షులు పాలాది యాదయ్య,పిడికిల శేఖర్ బాబు, సంపత్, బ్రహ్మం, మేష లక్ష్మయ్య, శ్రీనివాసులు, సురేష్,శ్రీనివాస్ గౌడ్,పాండు, వేలాదిగా హిందువులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి లో ప్రజా పాలనకు ప్రజల మద్దతు ప్రగతి ప్రణాళికపై సమగ్ర సమీక్ష




**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన** కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని సీకేఆర్ గార్డెన్‌లో నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజులు" కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది. నియోజకవర్గ స్థాయి సమావేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పత్రికా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్దఎత్తున హాజరయ్యారు.సమావేశంలో రైతు భరోసా, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, సన్న వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి (ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ వడ్డీ లేని రుణాలు), ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లా, మండల సాధారణ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు.జెడ్పి సీఈఓలు, రెవెన్యూ, ఎండీవో, విద్యుత్, వ్యవసాయ, ఆర్డబ్ల్యూఎస్, వాటర్ బోర్డు, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొని తమ తమ విభాగాల ప్రగతిని వివరించారు. ప్రజల సమస్యలను గుర్తించి వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. "ప్రజల భాగస్వామ్యమే అభివృద్ధి పునాది... సంకల్పంతో ముందుకు సాగితేనే ప్రగతి సాధ్యం'.

# నూతన సీఐ సైదిరెడ్డి కు ఘన స్వాగతం... ప్రజాసేవలో విజయం సాధించాలని ఆకాంక్ష



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన** కడ్తాల్ మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సైదిరెడ్డికు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మైసిగండి ఉప సర్పంచ్ కేతావత్ హీరాసింగ్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సైదిరెడ్డి ఆధ్వర్యంలో ప్రాంతంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని, ప్రజలకు సత్వర సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పని చేయాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు తులసిరామ్ నాయక్, మైసిగండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేపించిన పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి



**భవిష్యత్ ప్రజాపాలన మే 02 పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ, డ్రగ్స్ అనేది గ్రామీణ స్థాయికి చేరిందని, బాల బాలికలు డ్రగ్స్ కు బానిస కాకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని సమాజంలో డ్రగ్స్ అనేది ఒక పెనుభూతంలా తయారైందని దీని అందరూ అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుని మీద ఉందని చెబుతూ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మరియు అధికారులు అందరి చేత సీఐ జానకిరామ్ రెడ్డి గారు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ప్రజా ప్రతినిధులు మరియు అధికారులందరూ తమ తమ స్థాయిలలో డ్రగ్స్ నిరోధించడానికి ప్రయత్నాలు చేయాలని ఈ సందర్భంగా సిఐ జానకిరామ్ రెడ్డి గారు చెప్పినారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, ఎంపీడీవో లు ఎమ్మార్వో లు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

# కథ విందువా.. నా కథ విందువా



ఓ సంక్రాంతి సెలవుల్లో అక్కా, నేనూ మాత్రమే కాదు, పెండ్యాల నుండి ఇంద్రాణి కూడా వచ్చింది. వాళ్లిద్దరూ రోజూ కాలేజీలో కలుస్తూనే ఉంటారు గానీ, నేను మళ్లీ ఎండాకాలం సెలవుల దాకా కలవను కదా! అని వచ్చి ఓ పదిరోజులుంది.నేను తనను ఎప్పుడూ 'అక్కా' అని పిలవలేదు. అక్క 'ఇందూ' అంటే నేను ' ఇంద్రాణీ' అని పిలిచేదాన్ని. మేము చాలా స్నేహంగా ఉండేవాళ్లం. ముచ్చట్లు, నవ్వులు, ఆటలు, అల్లరి... చెప్పలేనంత హడావుడిగా వుండేది. ఓ రోజు హై స్కూల్లో వాళ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు మా ఇంటికి వచ్చాడు. మా ఇంటికి ఏ మగపిల్లలు వచ్చినా నాన్న ఎలాంటి అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తం చేయడం గానీ, గూఢచారి పనులు చేయడం గానీ జరిగేది కాదు. అమ్మ కూడా వాళ్లు వెళ్లిపోయినాక మాత్రమే విషయమేమిటి అని తెలుసుకునేది.ఇంతకూ వెంకటేశ్వర్లు ఓ కథ రాసి పట్టుకొచ్చాడు. వస్తూనే 'సంధ్యారాణీ! నేనొక కథ రాసిన! ఒకసారి చదివి కొంచెం ఫెయిర్ చేసి పెడుతవా?' అని అడిగాడు. ఇంద్రాణిని చూసి 'ఓ, నువ్వు గూడ ఇక్కడ్నే ఉన్నవా? ఇద్దరిట్ల ఎవరన్న రాసి పెట్టుండి' అన్నాడు. వెంకటేశ్వర్లు క్లెవర్ స్టూడెంట్. నాకు వెంటనే ఆ కథేమిటో చదవాలనిపించింది. కానీ, అతను నన్నూ, నా కథలు చదివే నైపుణ్యాన్నీ ఏ మాత్రం గుర్తించకుండా నన్నొక బచ్చా ( బచ్చీ అనాలేమో కదా!) లాగా చూసి ఏ మాత్రం లెక్కజేయకపోవడం నాకు నచ్చలేదు. ఇంద్రాణి అప్పటికే కథ చదవడం మొదలు పెట్టింది కూడా. 'ఏడ జైన్ అయినవ్?' అని నా శ్రేయోభిలాషిలా నన్ను అడిగాడు వెంకటేశ్వర్లు. 'హైదరాబాద్'అని నేను చెప్పాను. 'హైద్రాబాదుల ఏడ?' అన్నాడు. 'రెడ్డి కాలేజ్' చెప్పాను.'అంటే కో ఎడ్డా?' అని చాలా కంగారుపడ్డాడు. 'కాదు, విమెన్స్ కాలేజీ' అన్న! 'గదే చూస్తాన, రెడ్డి కాలేజి అంటే గరల్స్‌ది అనిపిస్తలేదు. మీ అక్కను ఉమెన్స్ కాలేజీల ఏసి నిన్ను గట్ల జేస్తరా అనుకుంటాన' అన్నాడు ఏదో ప్రమాదం తప్పిపోయినట్టుగా. 'అయిన సుత గంత దూరం ఎందుకు పోయినవ్?' అన్నాడు మళ్లీ. 'మరి హైద్రాబాదు గక్కడ్నే ఉన్నది, ఏం జేద్దాం?' అన్నాను నేను. 'గట్ల గాదు, మీ అక్క హన్మకొండ, నువ్వు హైద్రాబాదు ఉండేదానికంటే ఇద్దరు హన్మకొండల ఒక్క కాడ్నే ఇల్లు కిరాయికి తీస్కోని ఉండొచ్చు గద మంచిగ!' అని సలహా ఇచ్చాడు. 'మాకు వంట రాదు గద, ఎట్ల? అయినా మా అమ్మానాన్న గక్కడ్నే జాయిన్ జేసిన్రు ఏం జేస్తం?' అన్నాను నేను.ఈ లోగా ఇంద్రాణి కథ మొత్తం చదివాక అక్కకు ఇస్తే అక్క చదవడం మొదలుపెట్టింది. ఇంద్రాణి నా వైపు చూసింది ' ఇక చూస్కో!' అన్నట్టుగా. 'అవును గానీ, వెంకటేశ్వర్లూ.. నువ్వు కథలు గూడ రాస్తున్నావా?' అంటూ ప్రారంభించి 'అబ్బో, పెద్ద రచయితవు అయినాక మేం యాదికుంటమా? అప్పుడు నీ ఆటోగ్రాఫన్న ఇస్తవో లేదో! ఇప్పుడే తీసుకోవాలె!' అంటూంటే అతను మెలికలు తిరిగిపోయాడు. 'ఇంతకూ నీకు కథలు ఉత్తమ పురుషల రాసుడు ఇష్టమా? ప్రథమ పురుషలనా? ఎట్లాటి కథలిష్టం? కామెడినా, ట్రాజెడీనా, లవ్‌స్టోరీలా?పౌరాణిక, చారిత్రక, సామాజిక కథలల్ల ఏవి ఎక్కువ రాయాల్ననుకుంటున్నవ్?' అంటూ ప్రశ్నల్తో చంపేసేసరికి వెంకటేశ్వర్లు ఊహించని ఈ ఎదురుదాడికి జవాబు చెప్పలేకపోయాడు. 'ఇంతకు ఇది కొత్త కథ తీరుగ లేదు, ఇది 'మంచి మనసులు' సిన్మా కథ గదా! కాకపోతె ఆ సిన్మాల నాగేశ్వర్ రావు తనకు పెండ్లయిందని సావిత్రికి అబద్ధం చెప్తడు, నీ కథల అదేం వుండదు. అండ్ల హీరో, హీరోయిన్ ప్రేమించుకుంటరు గానీ, పెండ్లి చేసుకోరు. నీ కథల జేసుకుంటరు. హీరో చదువుకోవడానికి సిటీకొచ్చి హీరోయిన్ ఇంట్ల ఉండుడు, వాండ్లు ప్రేమించుకునుడు అన్నీ సేమ్! అయినా గూడ గా పాత బ్లాక్ అండ్ వైట్ సిన్మా ఎందుకు? కొత్త కలర్ సిన్మాల తీరుగ ఏదన్న ట్రై జెయ్యకపోయినవా?' అని అంటుంటే వెంకటేశ్వర్లు దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.ఆలోగా అక్క కూడా కథ చదివేసింది. 'ఇగో వెంకటేశ్వర్లూ! నీ రైటింగ్ బాగుంటది. నా రైటింగ్ అంత గొప్పగ వుండదని నీకు తెలుసు. మరి నువ్వు రాసిన కథ నేను ఫెయిర్ చేసుడేంది చెప్పు! దానికన్న 'నేనొక కథ రాసిన, చదివి ఎట్లున్నదో చెప్పు'మంటే చెప్పుతం గద! గీ ఫేర్ జేసుడు, గిదంత ఏంది? అయినా గూడ కాపీకథ కాకుండ కొత్త కథ ఏదన్న రాయి, చదివి చెప్పుతం' అన్నది. 'అది గాక నీ కథల లాజిక్ గూడ మిస్ అయ్యింది' అని అక్క అనగానే వెంకటేశ్వర్లు రోషంగా 'కథలల్ల లాజిక్ ఏముంటది? కథంటేనే ఊహించి పుట్టిచ్చుడు గద!' అన్నాడు.'అవునుగానీ, నీ కథల హీరో, హీరోయిన్ ఒక్కూరోళ్ళే! హీరోయిన్ చదువు కొరకు సిటీకి పోతె హీరో కూడా చదువుకునేటందుకు అదే సిటీకి పొయ్యి ఇల్లు కోసం ఎతుక్కుంటు హీరోయిన్ తండ్రిని కలిసి ఆయన చెప్పంగనే వీళ్లింట్ల అవుట్ హౌస్‌ల వుంటడు. హీరో, హీరోయిన్ తరువాత ప్రేమించుకుంటరు! అది నవ్?' అని నా శ్రేయోభిలాషిలా నన్ను అడిగాడు వెంకటేశ్వర్లు. 'హైదరాబాద్'అని నేను చెప్పాను. 'హైద్రాబాదుల ఏడ?' అన్నాడు. 'రెడ్డి కాలేజ్' చెప్పాను.'అంటే కో ఎడ్డా?' అని చాలా కంగారుపడ్డాడు. 'కాదు, విమెన్స్ కాలేజీ' అన్న! 'గదే చూస్తాన, రెడ్డి కాలేజి అంటే గరల్స్‌ది అనిపిస్తలేదు. మీ అక్కను ఉమెన్స్ కాలేజీల ఏసి నిన్ను గట్ల జేస్తరా అనుకుంటాన' అన్నాడు ఏదో ప్రమాదం తప్పిపోయినట్టుగా. 'అయిన సుత గంత దూరం ఎందుకు పోయినవ్?' అన్నాడు మళ్లీ. 'మరి హైద్రాబాదు గక్కడ్నే ఉన్నది, ఏం జేద్దాం?' అన్నాను నేను. 'గట్ల గాదు, మీ అక్క హన్మకొండ, నువ్వు హైద్రాబాదు ఉండేదానికంటే ఇద్దరు హన్మకొండల ఒక్క కాడ్నే ఇల్లు కిరాయికి తీస్కోని ఉండొచ్చు గద మంచిగ!' అని సలహా ఇచ్చాడు. 'మాకు వంట రాదు గద, ఎట్ల? అయినా మా అమ్మానాన్న గక్కడ్నే జాయిన్ జేసిన్రు ఏం జేస్తం?' అన్నాను నేను.ఈ లోగా ఇంద్రాణి కథ మొత్తం చదివాక అక్కకు ఇస్తే అక్క చదవడం మొదలుపెట్టింది. ఇంద్రాణి నా వైపు చూసింది ' ఇక చూస్కో!' అన్నట్టుగా. 'అవును గానీ, వెంకటేశ్వర్లూ.. నువ్వు కథలు గూడ రాస్తున్నావా?' అంటూ ప్రారంభించి 'అబ్బో, పెద్ద రచయితవు అయినాక మేం యాదికుంటమా? అప్పుడు నీ ఆటోగ్రాఫన్న ఇస్తవో లేదో! ఇప్పుడే తీసుకోవాలె!' అంటూంటే అతను మెలికలు తిరిగిపోయాడు. 'ఇంతకూ నీకు కథలు ఉత్తమ పురుషల రాసుడు ఇష్టమా? ప్రథమ పురుషలనా? ఎట్లాటి కథలిష్టం? కామెడినా, ట్రాజెడీనా, లవ్‌స్టోరీలా?పౌరాణిక, చారిత్రక, సామాజిక కథలల్ల ఏవి ఎక్కువ రాయాల్ననుకుంటున్నవ్?' అంటూ ప్రశ్నల్తో చంపేసేసరికి వెంకటేశ్వర్లు ఊహించని ఈ ఎదురుదాడికి జవాబు చెప్పలేకపోయాడు. 'ఇంతకు ఇది కొత్త కథ తీరుగ లేదు, ఇది 'మంచి మనసులు' సిన్మా కథ గదా! కాకపోతె ఆ సిన్మాల నాగేశ్వర్ రావు తనకు పెండ్లయిందని సావిత్రికి అబద్ధం చెప్తడు, నీ కథల అదేం వుండదు. అండ్ల హీరో, హీరోయిన్ ప్రేమించుకుంటరు గానీ, పెండ్లి చేసుకోరు. నీ కథల జేసుకుంటరు. హీరో చదువుకోవడానికి సిటీకొచ్చి హీరోయిన్ ఇంట్ల ఉండుడు, వాండ్లు ప్రేమించుకునుడు అన్నీ సేమ్! అయినా గూడ గా పాత బ్లాక్ అండ్ వైట్ సిన్మా ఎందుకు? కొత్త కలర్ సిన్మాల తీరుగ ఏదన్న ట్రై జెయ్యకపోయినవా?' అని అంటుంటే వెంకటేశ్వర్లు దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.ఆలోగా అక్క కూడా కథ చదివేసింది. 'ఇగో వెంకటేశ్వర్లూ! నీ రైటింగ్ బాగుంటది. నా రైటింగ్ అంత గొప్పగ వుండదని నీకు తెలుసు. మరి నువ్వు రాసిన కథ నేను ఫెయిర్ చేసుడేంది చెప్పు! దానికన్న 'నేనొక కథ రాసిన, చదివి ఎట్లున్నదో చెప్పు'మంటే చెప్పుతం గద! గీ ఫేర్ జేసుడు, గిదంత ఏంది? అయినా గూడ వేరే సంగతి గానీ, మరి ఒక్కూరోళ్లు అయినపుడు మొదలు చూసినపుడు వాళ్ల నాన్నకు తెలువకుంటే మానే గాని, హీరోయిన్ ఆ హీరోను గుర్తుపట్టదా?!దాన్నే లాజిక్ లేకపోవుడు అంటరు' అని వివరించింది అక్క.'అయితె ఇది చిరంజీవులు, మంచి మనసులు మిక్సింగ్ అన్నట్టు. లేకపోతె ఫస్ట్ సగం ఓన్ కథ కావొచ్చు. అంతేనా?' అన్నది ఇంద్రాణి. అంత డైరెక్ట్ గా అటాక్ చేసేసరికి తట్టుకోలేక ఆ కథ రాసిన పేపర్లు అడిగి తీసుకుని వెంకటేశ్వర్లు ఒకటే పరుగు ! అయితే వారం రోజులకే మేము ఊహించని ఒక సంఘటన జరిగింది.

# మైనింగ్ వద్దు, గుట్ట ముద్దు రైతుల జీవనోపాధిని దెబ్బతీసే తవ్వకాలను ఆపాలి

- దిపల్లా సుందర్ రాం రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు







**భవిష్యత్ ప్రజాపాలన మే 02 జనగాం:**
దేవరుప్పుల మండలం లకవత్ తండా వద్ద వానకొండయ్యా గుట్టలో అక్రమ మైనింగ్ తవ్వకాలుఅక్రమ మైనింగ్ తవ్వకాలను వెంటనే ఆపాలని నిరసన తెలిపిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి, గ్రామస్థులుకాంగ్రెస్ హయాంలో వానకొండయ్యా గుట్టలో అక్రమ తవ్వకాలు చోద్యం చూస్తున్న ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డివానకొండయ్యా గుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవుడికి అతి సమీపంలో తవ్వకాలుఅక్రమ తవ్వకాల వల్ల సాగు భూము లు పాడవుతున్నాయని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని రైతులు ఆందోళనఅక్రమ తవ్వకాలను ఆపకపోతే గ్రామస్తులు రైతులతో కలిసి రహదారిపై ధర్నా, రాస్తారోకోలతో పాటు నిరసనలు ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరికలు అక్రమ మైనింగ్ తవ్వకాలుఆపకపోతే పెద్దఎత్తున నిరసన ధర్నా



కార్యక్రమం: బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి

# ప్రజల సమస్యకు తక్షణ పరిష్కారం... మైసిగండిలో రోడ్డు మరమ్మతులు వేగవంతం

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
మైసిగండి గ్రామం పరిధిలోని పదు శ్రీ, ప్యారడైజ్ వెంచర్ ఎంట్రెన్స్ వద్ద రోడ్డు దుస్థితి కారణంగా రోజురోజుకు ప్రమాదాల ముప్పు పెరుగుతూ వచ్చింది. గుంతలతో నిండిన రహదారి మీదుగా వెళ్లే బైక్‌దారులు తరచూ స్కిడ్ అయి పడిపోతుండటంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే పరిస్థితి ఏర్పడటంతో కాలనీ వాసులు, పెద్దలు సమస్యను గ్రామ పంచాయతి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల నుంచి ఫిర్యాదు అందుకున్న వెంటనే సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, ఉప సర్పంచ్ హీరాసింగ్ నాయక్ తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సమస్య తీవ్రతను స్వయంగా పరిశీలించి, ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలను గుర్తించి వెంటనే మరమ్మతు పనులను ప్రారంభించేలా అధికారులను ఆదేశించారు. యంత్రాలు రంగంలోకి దిగి గుంతలను పూడ్చి, రహదారిని సరిచేసే పనులు వేగవంతంగా పూర్తి చేయడంతో స్థానికులకు ఊరట లభించింది.ప్రస్తుతం రహదారి పరిస్థితి గణనీయంగా మెరుగుపడడంతో వాహనదారులు సురక్షితంగా ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిరోజూ ఈ మార్గాన్ని ఉపయోగించే ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉప సర్పంచ్ హీరాసింగ్ నాయక్ స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవడం విశేషంగా నిలిచింది.స్థానికులు స్పందిస్తూ... సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించిన ప్రజాప్రతినిధుల తీరును ప్రశంసించారు. "చెప్పగానే స్పందించిన నాయకత్వం ఉండడం మా అదృష్టం" అని పేర్కొన్నారు.



రహదారి సదుపాయం మెరుగుపడటంతో ప్రమాదాల భయం తొలగిపోయిందని తెలిపారు.అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాలనీల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సమస్యలను ఆలస్యంలేకుండా పరిష్కరించడం ద్వారా గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని స్థానిక నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బతుకమ్మకుంట వివాదంపై స్పందించిన హైడ్రా కమిషనర్ - రంగనాథ్ ఏం చెప్పారంటే?

పాతబస్తీలోని ఫాతిమా విద్యాసంస్థల నిర్మాణాలపై రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి సల్కం చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాలని హైకోర్టు ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఫాతిమా విద్యాసంస్థలో ఉన్న భవన నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? లేదా అనే అంశాలను తేల్చాలని జీహెచ్‌ఎంసీకి హైకోర్టు ఆదేశించినట్లు రంగనాథ్ తెలిపారు. ఫాతిమా విద్యా సంస్థలపై హైకోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటామని ఆయన వెల్లడించారు .పేదల ఇళ్లనే కూల్చేస్తున్నామనేది అవాస్తవం : బతుకమ్మకుంట పునరుద్ధరణలో హైకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే అక్కడ ఉన్న బోర్డులు తొలగించినట్లు రంగనాథ్ తెలిపారు. చెరువులో తన స్థలం ఉందంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని, హక్కులకు సంబంధించిన అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందన్నారు. పేదల ఇళ్లనే హైడ్రా కూల్చివేస్తుందన్న దుష్ప్రచారాన్ని ఆయన కొట్టేశారు. కొంతమంది పెద్దలు వెనుక ఉండి ప్రభుత్వ స్థలాలు, ఎఫ్?టీఎల్? పరిధిలో పేదలతో గుడిసెలు వేయించి తతంగాన్ని నడిపిస్తున్నారన్నారు.రూ.80 వేల కోట్ల విలువైన ఆస్తులు



కాపాడాం : హైడ్రా ఇప్పటి వరకు రూ.80 వేల కోట్ల విలువ చేసే 2093 ఎకరాలను కాపాడినట్లు రంగనాథ్ తెలిపారు. చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు కాపాడటానికే హైడ్రా పని చేస్తోందన్నాంప్రతిపాదనలు పంపుతున్నామని, సర్కారు కూడా ఇందుకు సానుకూలంగా ఉందని రంగనాథ్ వెల్లడించారు."కోర్టులంటే మాకు అమితమైన గౌరవం ఉంది. మా కేసుకు కావాల్సిన ,మతి లేని, ఉన్న నిర్మాణాల వివరాలు కోర్టుకు సమర్పించాల్సి ఉంది. మాకు ఇరిగేషన్?, రెవెన్యూ అధికారులు ఇచ్చిన రిపోర్టును మేము పబ్లిష్ చేస్తాం" - రంగనాథ్, హైడ్రా కమిషనర్ఇటీవలే హైడ్రాను ఆదేశించిన హైకోర్టు : బతుకమ్మకుంట ప్రదేశంలో హైడ్రా సంస్థ ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి పూర్వస్థితిని కొనసాగించాలని హైకోర్టు మార్చి 17వ తేదీన జారీ చేసిన ఆదేశాలను అమలు చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను దేశ సర్వోన్నత సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల అమలుకు తీసుకున్న చర్యలపై నాలుగు వారాల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్‌దత్త, జస్టిస్ సతీష్ చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం ఇటీవల నిర్దేశించింది. కంచె తొలగింపు సహా ఇతరత్రా విషయాల్లో హైడ్రాకు ఏమైనా ఇబ్బందులుంటే ఆ వివరాలను పొందుపరచాలంది.

# మద్యం ప్రియులకు చేదువార్త.. భారీగా పెరగనున్న లిక్కర్

హైదరాబాద్, మే2 : తెలంగాణలోని మందుబాబులకు నిజంగా ఇది చేదువార్తే. ఎందు కంటే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. గడిచిన ఏడాది కాలంగా డిస్టలరీల నుంచి వస్తు న్న ఒత్తిళ్లు, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం దృష్ట్యా ఈ నెలలోనే ధరల పెంపుపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తు త పరిస్థితులను గమనిస్తే.. ప్రీమియం బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు పెరిగే ఛాన్స్ ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ వర్గాల సమాచారం. సాధారణంగా ప్రతి రెండేళ్లకోసారి ధరలను సవరించే ఆనవాయితీ ఉండగా.. 2023 మే నెలలో గత ప్రభుత్వం ధరలు పెంచింది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు కంపెనీల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడం మద్యం తయారీపై తీవ్ర ప్రభావం చూపింది. బాటిళ్ల తయారీకి వినియోగించే




గ్యాస్ ధరలు, ముడి సరుకుల రవాణా ఖర్చులు పెరగడంతో లిక్కర్ కంపెనీలు గతేడాది మే నుంచే ధరల సవరణ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. ప్రభుత్వం అప్పట్లో ధరల పెంపును నిలిపివేసినప్పటికీ.. ఇప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో ధరల నిర్ధారణ కమిటీని రంగంలోకి దించింది. ముగ్గురు సభ్యులతో కూడిన ఈ కమిటీ వచ్చే వారం తొలిసారి సమావేశమై.. కంపెనీల ప్రతిపాదనల ను క్షుణ్ణంగా పరిశీలించనుంది. ఇదిలా ఉండగా.. ధరలు విపరీతంగా పెంచితే సామాన్యుల నుంచి వ్యతిరేకత రావడమే కాకుండా.. గ్రామాల్లో గుడుంబా తయారీ పెరిగే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందుకే ప్రభుత్వం మధ్యేమార్గంగా ధరలను నిర్ణయించాలని యోచిస్తోంది. ఎక్సైజ్ వర్గాల ప్రచారం ప్రకారం.. సాధారణ బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.60, ప్రీమియం బ్రాండ్లపై రూ.100, అంతకంటే పై స్థాయి బ్రాండ్లపై రూ.120 వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ ధరల పెంపు ద్వారా నెలకు రూ.250 కోట్లు.. ఏడాదికి సుమారు రూ.3000 కోట్ల అదనపు ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరుతుందని అంచనా ఎక్సైజ్ అధికారులు వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరగడంతో మందుబాబులు చల్లదనం కోసం బీర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా మార్చి నెలలో బీర్ల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే అసాధారణ వృద్ధిని నమోదు చేశాయి. ఎక్సైజ్ శాఖ గణాంకాల ప్రకారం.. గత ఏడాది మార్చితో పోలిస్తే ఈసారి బీర్ల అమ్మకాల్లో 30 శాతం పెరుగుదల కనిపించింది. కేవలం ఒక్క నెలలోనే రికార్డు స్థాయిలో 50.78 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. మండుతున్న ఎండలు, ఐపీఎల్ సీజన్ వంటి కారణాలు ఈ స్థాయి విక్రయాలకు ప్రధాన కారణాలు అయి ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

# తండ్రిని విమర్శించడం కవితకు తగదు



హైదరాబాద్, మే2 : బీఆర్ఎస్ నేతలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అత్యుత్సాహం ఎక్కువైందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వారే ఇప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. రైతులకు ఈ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తోందని.. గతంలో ఇవ్వకపోవడం కంటే ఇప్పుడు ఆలస్యంగానైనా ఇవ్వడం మంచిదే కదా అని చెప్పారు. ఎవరినీ వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టాలని ఈ ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. (శనివారం) హైదరాబాద్‌లో దానం నాగేందర్ ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజా నాయకుడు.. ఆయన ప్రజల్లో ఉంటారని.. సందర్భాన్ని బట్టి బయటకు వస్తారని చెప్పుకొచ్చారు. కవిత కలలు కనాలి కానీ కబుర్లు చెప్పొద్దని ఎద్దేవా చేశారు. సొంత తండ్రిని విమర్శించడం ఆమెకు తగదని హితవు పలికారు. తల్లిదండ్రులను గౌరవించలేని వాళ్లు ఏం మనుషులని ప్రశ్నించారు. కవిత తన ఇంటి సమస్యను బయటకు తీసుకువస్తోందని అన్నారు. ఆమె రాజకీయంగా మాట్లాడాలి కానీ సొంత తండ్రిని విమర్శించడం ఏంటి? అని మండిపడ్డారు. కేసీఆర్‌ను కవిత డీ మోరల్ చేస్తూ.. పెద్దాయనను ఇబ్బంది పెట్టడం తగదని దానం నాగేందర్ పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల భారీ ఆపరేషన్.. వందల్లో ఫేక్ ప్రొఫైల్స్ తొలగింపు




హైదరాబాద్, మే 2: ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పెట్టుబడి స్కామ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏప్రిల్ నెలలోనే 184 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తొలగించగా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 801 ఫేక్ యాడ్స్‌ను గుర్తించారు. అమాయ కులను టార్గెట్ చేసి వారిని బెట్టింగ్, ఇన్వెస్ట్‌ఎంట్ స్కామ్‌ల వైపు మళ్లించే ప్రొఫైల్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఐపీఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే ఈ ప్రొఫైల్స్ ద్వారా యువతను ఆకర్షించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిరంతర సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇప్పటివరకు 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, 1,903 పెయిడ్ ప్రమోషనల్ అడ్వర్టైజ్‌మెంట్లను గుర్తించి తొలగించారు. ఈ ప్రొఫైల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటికే 6 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అక్రమ డబ్బు మార్గాలపై దృష్టి సారించిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# హైడ్రా బాధితులకు రేవంత్ సర్కార్ బిగ్ రిలీఫ్
## పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన

హైదరాబాద్ :గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులను కబ్జాల నుంచి విముక్తి చేసి వాటిని పునరు ద్ధరించే క్రమంలో నివాసాలు కోల్పోతున్న పేదల పట్ల తెలంగాణ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. పేదలను అడ్డం పెట్టుకుని చెరువులను ఆక్రమించే బడా కబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే.. పొట్టకూటి కోసం వచ్చి గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం తరపున డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం మాదాపూర్‌లోని సున్నం చెరువు, రామంతాపూర్ చెరువు బాధితులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై ఈ విషయాన్ని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు.. బాధితుల వివరాలను సేకరించే ప్రక్రియను హైడ్రా వేగవంతం చేసింది. ఈ ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా



ప్రభుత్వం సాంకేతికతను జోడించింది. గూగుల్ మ్యాప్స్, శాటిలైట్ చిత్రాల ఆధారంగా.. 2024 జూలై 19వ తేదీకి ముందే అక్కడ నివాసం ఉంటున్న వారిని గుర్తించి జాబితా సిద్ధం చేస్తున్నారు. కబ్జాదారులు పేదల పేరుతో చేసే దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేస్తూ.. కేవలం అర్హులైన వారికే ఈ ప్రయోజనం చేకూరేలా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. నగరవ్యాప్తంగా చెరువుల పరిసరాల్లో ఇళ్లు కోల్పోయిన వారందరికీ ఇదే నిబంధన వర్తిస్తుందని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఈ సమావేశంలో కమిషనర్ బాధితులతో నేరుగా మాట్లాడి వారి గోడును విన్నారు. ఉపాధి కోసం నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వలస కార్మికులు, చెత్త ఏరుకుంటూ జీవించే వారు అక్కడ నివాసం ఉంటున్నట్లు గుర్తించారు. వీరికి బయట ఇళ్లు అద్దెకు దొరకని పరిస్థితుల్లో చెరువుల చెంత చేరామని బాధితులు ఆవేదన వ్యక్తం చేయగా.. ప్రభుత్వం వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా శాశ్వత గృహవసతి కల్పిస్తుందని రంగనాథ్ హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పక్కా ఆధారాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిస్తూ.. పేదల పక్షాన నిలబడటమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. త్వరలోన్ అర్హులను గుర్తించి ఇళ్లను మంజూరు చేయనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. కాగా, హైడ్రా ఇప్పటికే హైదరాబాద్ నగరంలో పదుల సంఖ్యలో చెరువులను పునరుద్ధరించింది. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి ఫెన్సింగ్ ఏర్పాటు చేయించింది. ఇటీవల చెన్నై బృందం హైదరాబాద్ నగరాన్ని సందర్శించి హైడ్రా తీసుకుంటున్న చర్యలను ప్రశంసించింది. తమకూ ఇలాంటి వ్యవస్థ అవసరమని అక్కడి అధికారులు వ్యాఖ్యానించారు.

# కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం

హైదరాబాద్, మే 2: తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి




వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18-25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25-45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది ఆ ఇద్దరే:




హైదరాబాద్, మే 2: కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎంపీ మాట్లాడుతూ.. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేసిందేమీ లేదని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్‌కు శ్రద్ధ అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ కోవర్ట్ అని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క సివిల్ సప్లై శాఖలోనే అత్యంత అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ కోవర్ట్‌లనే ఉద్యోగులుగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కంటే భారీ అవినీతి.. ఉత్తమ్ శాఖలో జరుగుతోందని అన్నారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.


# ప్రజాపాలన కాదు.. ప్రజావంచన ప్రభుత్వం



హైదరాబాద్ : ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వంచనకు పాల్పడుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తో కలిసి శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక పేరిట నిర్వహించిన 99 రోజుల కార్యక్రమం 60 రోజులు పూర్తి కావస్తుందని , ఇప్పటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. మొదటి దఫా తీసుకున్న దరఖాస్తులతో కాలం గడిపిన కాంగ్రెస్ ప్రజా పాలన పేరిట దగా కార్యక్రమాం నిర్వహిస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి మంచి చేయడం లేదని, పాలనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. తాగునీటికి తల్లడిల్లుతున్న రాష్ట్ర ప్రజానికానికి గుక్కెడు నీళ్లు ఇవ్వలేక పోతుందని అన్నారు. కేసీఆర్ హయాంలో పట్టణ ప్రగతి, పల్లె ప్రగతిని నిర్వహించి అద్భుతమైన పాలన అందించామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గందరగోళంగా నెలకొని ఉందని, ఆర్థికంగా ఉన్నవారికే ఇండ్లు ఇస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పైన కవిత చేసిన వ్యాఖ్యల పట్ల యావత్ తెలంగాణ సమాజం చీత్కరించుకుంటుందని అన్నారు.

# కుక్కల రక్తంతో వ్యాపారం అబద్ధం.. ఇదంతా ప్లాన్ ప్రకారం జరిగిన కుట్ర.. వెంకట్ యాదవ్

హైదరాబాద్: హైదరాబాద్‌లో కుక్కల రక్తంతో వ్యాపారం అంటూ ఓ వార్త సంచలనం రేపుతున్న సంగతి తెలిసిందే. దీనిపై పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ వెంకట్ యాదవ్ స్పందించారు. కుక్కల రక్తంతో వ్యాపారమంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. తమ ఆస్పత్రి అభివృద్ధిని ఓర్చుకోలేక.. కొంతమంది కావాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం రోజున హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన వెంకట్ యాదవ్.. పలు వివరాలను వెల్లడించారు. కుక్కల రక్తం మనుషులకు ఉపయోగపడదన్న వెంకట్ యాదవ్.. దీంతో దందా చేయడానికి ఏమీ ఉండదని అన్నారు. ఇటీవలి కాలంలో కుక్కలకి కేన్సర్, టిక్ ఫీవర్ వంటి రోగాలు



వస్తున్నాయని.. అలాంటి అరుదైన సమయాల్లో మాత్రమే కుక్కలకు రక్తం ఎక్కిస్తామన్నారు. తమ ఆస్పత్రి స్థాపించి సుమారుగా 15 సంవత్సరాలు కావొస్తోందన్న పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ వెంకట్ యాదవ్.. ఇప్పటివరకు లక్షల కుక్కలకు చికిత్సలు, సర్జరీలు చేశామని వివరించారు. ఈ మధ్య కాలంలో తమ ఆస్పత్రి రిఫరల్ హాస్పిటల్‌గా ఎదిగిందన్న వెంకట్ యాదవ్.. తమ మీద కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక చిన్న కుటుంబం నుంచి వచ్చి ఇలా ఎలా ఎదుగుతున్నాడనే అసూయతో కొంతమంది కావాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకే హాస్పిటల్ నుంచి వచ్చిన కొంతమంది స్టాఫ్‌ని ఆరు నెలల క్రితం తీసుకున్నామని.. వీళ్లలో కొంతమంది పక్కా ప్లాన్ ప్రకారమే వచ్చి ఇన్‌పేషెంట్‌లో కొన్ని ఫొటోలు, వీడియోలు బయటపెట్టారని వెంకట్ యాదవ్ చెప్పుకొచ్చారు. కొంతమంది డాక్టర్లు, స్టాఫ్ కలిసి ఈ పని చేశారన్న ఆయన.. వాళ్లందరిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అలాగే పరువు నష్టం దావా కూడా వేస్తామని వెంకట్ యాదవ్ స్పష్టం చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో వీధి కుక్కల రక్తంతో వ్యాపారం అంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. వీధి కుక్కల రక్తాన్ని సేకరించి.. అనారోగ్యంతో బాధపడే పెంపుడు కుక్కలకు ఎక్కిస్తూ దందా చేస్తున్నారంటూ జంతుప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా వెటర్నరీ అధికారులు చర్యలు తీసుకోవటం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్యంగా, బలిష్టంగా ఉన్న కుక్కలను స్టెరిలైజేషన్ పేరుతో పట్టుకొని లీటర్ల కొద్ది రక్తాన్ని తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే జంతు హక్కుల ఉద్యమకర్త మేనకా గాంధీ.. ఫోటోలతో సహా తెలంగాణ జంతు సంక్షేమ సంస్థకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం స్పందించింది.

## ఏపీ లిక్కర్ స్కామ్.. రంగంలోకి ఐటీ.. రూ.2000 కోట్లపై ఫోకస్



**అమరావతి, మే 2:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఐటీ అధికారులు రంగంలోకి దిగారు. లిక్కర్ స్కామ్ ద్వారా సుమారు రెండు వేల కోట్ల రూపాయల అక్రమ సంపాదనపై ఐటీ ఫోకస్ పెట్టింది. రూ.2000 కోట్లకు సంబంధించిన ట్యాక్స్ వివరాలను ఐటీ సేకరించే పనిలో పడింది. త్వరలోనే పలువురు నిందితులకు నోటీసులు జారీ చేయనున్నట్లు సమాచారం. అక్రమంగా సంపాదించిన డబ్బును ఒకచోట నుంచి మరోచోటికి తరలించడానికి హవాలా మార్గాన్ని ఎంచుకున్నట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. డబ్బు తరలింపు విధానంపై ఐటీ బృందం ప్రత్యేక దృష్టి సారించింది.హవాలా ద్వారా నిధులను దుబాయ్‌కు తరలించినట్లు ఐటీ గుర్తించింది. నెలకు 50 నుంచి 60 కోట్ల రూపాయల అక్రమ నగదు జనరేట్ చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. డిస్టిలరీల నుంచి వెండర్లకు ఐదు రెట్లు ఎక్కువ చెల్లింపులు చేసినట్లు గుర్తించింది. ఎలాంటి మెటీరియల్ సరఫరా చేయకుండానే రెండు డిస్టిలరీలు ఫేక్ ఇన్‌వాయిస్‌లు సృష్టించి 76.92 కోట్ల రూపాయలను తరలించినట్లు దర్యాప్తులో బయటపడింది. డిజిటల్ ట్రైల్‌ను తప్పించుకోవడానికే మొత్తం లాభాలను బ్లాక్ మనీగా దాచిపెట్టినట్లు ఐటీ గుర్తించింది.

## ఏపీ హోటల్స్, రెస్టారెంట్స్‌పై ఒత్తిడి.. ఫుడ్ మెనూలో ధరలు 10శాతం వరకు పెంపు?

**అమరావతి, మే 2:**పశ్చిమాసియా యుద్ధ ప్రభావం గట్టిగానే కనిపిస్తోంది.. మొన్నటి వరకు గ్యాస్ కోసం ఏజెన్సీల దగ్గర.. పెట్రోల్, డీజిల్ కోసం పెట్రోల్ బంకుల దగ్గర క్యూ లైన్లు కనిపించాయి. ఇప్పుడిప్పుడే పరిస్థితి కాస్త మారుతుంది అనుకునే సమయంలో కేంద్రం గ్యాస్ బాంబ్ పేల్చింది.. కమర్షియల్ సిలిండర్లపై ఒక్కసారిగా రూ.993 పెంచింది. కేంద్రం గ్యాస్ ధర పెంచడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, కిచెన్‌లపై ప్రభావం పడింది. కమర్షియల్ సిలిండర్ల ధరలు పెరగడంతో ఫుడ్ ధరలు కూడా పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో రోడ్డుపక్కన బండ్లు, చిన్న టిఫిన్ సెంటర్లలోనూ రూ.5-10 వరకు ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి గ్యాస్ సిలిండర్ ధర పెరగడంతో మరోసారి ధరలు పెంచేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర మూడుసార్లు పెరిగింది. మార్చిలో ఒకసారి, ఏప్రిల్‌లో రెండోసారి, ఇప్పుడు మూడోసారి రేటు



పెంచారు. ఈ ప్రభావంతో ఫుడ్‌తో పాటుగా, ఫుడ్ డెలివరీ ధరలు పెంచే పనిలో ఉన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో హోటల్ రంగాన్ని నిలబెట్టుకోవడానికి ధరలు పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించామని ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు మెనూ ధరలను 10% వరకు పెంచాలని నిర్ణయించామన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తమకు పన్ను రాయితీలు, సబ్సిడీ అందించి ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని.. ఇప్పుడు గ్యాస్ ధర పెరగడంతో ఆహార పదార్థాల రేటు పెంచాల్సిన పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు. గ్యాస్ సిలిండర్ల ధర పెరగడంతో అతిథ్య రంగంలో, పర్యాటకాభివృద్ధిలో కీలకంగా ఉన్నా హోటళ్ల రంగంపై ఒత్తిడి ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు.స్టార్ హోటల్స్, రెస్టారెంట్ల బాటలో టిఫిన్ సెంట్లు, చిన్న వ్యాపారులు కూడా నడిచే అవకాశం ఉంది. గ్యాస్ ధర పెరగడంతో వారు కూడా ఫుడ్ ఐటెమ్స్ ధరలు పెంచే ఆలోచనలో ఉన్నారు. కమర్షియల్ సిలిం డర్ల ధర ఏకంగా రూ. 3,315కు చేరడంతో తమకు భారంగా మారిందంటున్నారు. అప్పుడు పెట్టుబడి పెరుగుతుందని.. ధరలు పెంచాల్సిన పరిస్థితులు వస్తున్నాయి అంటున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర పెరగడం వల్ల వీధి వ్యాపారులకు కష్టాలు తప్పేలా లేవు.. హోటళ్లు, రెస్టారెంట్లలో పనిచేసే ఉద్యోగులకు ఇబ్బందులు తప్పవంటున్నారు. ఒకవేళ ధరలు పెంచితే కొనుగోళ్లు తగ్గుతాయని.. ధరలు పెంచకపోతే తాము నష్టపోతామని వ్యాపారులు చెబుతున్నారు. మొత్తం మీద గ్యాస్ ధర పెరుగుదల తీవ్ర ప్రభావం చూపబోతోంది.. ఫుడ్ మెనూలో మార్పులతో పాటుగా ధరలు కూడా పెరగబోతున్నాయి.

## ధర్మారెడ్డిదే కల్తీ పాపం - కుండలు బద్దలు కొట్టిన ఏకసభ్య కమిషన్

**తిరుమల:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి సంబంధించి కల్తీ నెయ్యి సరఫరాకు నాటి ఈవో ధర్మారెడ్డే ప్రధాన కారకుడని ఏకసభ్య కమిషన్ కుండబద్ధలు కొట్టింది. టెండరు నిబంధనలు సడలించడానికి అనుమతిచ్చింది ఆయనేనని తేల్చిచెప్పింది. ఆయన నిర్ణయాల వల్లే టీటీడీలోకి కల్తీ నెయ్యి సరఫరా సంస్థలు చొరబడ్డాయని తేటతెల్లం చేసింది. వాటిని బ్లాక్‌లిస్టులో పెట్టకుండా కొనసాగించారని స్పష్టం చేసింది. ప్రభుత్వానికి సమర్పించిన తన నివేదికలో, ధర్మారెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కమిటీ సిఫార్సు చేసింది. అప్పటి కార్యనిర్వాహక అధికారి అనిల్ కుమార్ సింఘాల్, ఆర్థిక సలహాదారు బాలాజీ ప్రమేయాన్ని కూడా కమిటీ ప్రస్తావించింది. ప్రమాదంలో పడ్డ టీటీడీ నెయ్యి కొనుగోలు ప్రక్రియ : వైఎస్సార్?సీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ కోసం కల్తీ నెయ్యి సరఫరా జరగడానికి నాటి ఈవో ఏవీ ధర్మారెడ్డే ప్రధాన కారణమని ఏకసభ్య కమిషన్ నిగ్గు తేల్చింది. నాణ్యమైన నెయ్యి సరఫరాకు తూట్లు పొడిచేలా టెండరు నిబంధనలు సడలించడానికి ఆయనే



అనుమతిచ్చారని స్పష్టం చేసింది. ఆయన చర్యల వల్ల టీటీడీ నెయ్యి కొనుగోలు ప్రక్రియ పూర్తిగా ప్రమాదంలో పడిపోయిందని ఏకసభ్య కమిషన్ తన నివేదికలో వెల్లడించింది.వ్యవస్థల పనితీరు పరిశీలనలో ధర్మారెడ్డి విఫలం : సరఫరా సంస్థల అర్హతలు, విశ్వసనీయత, వాటి సామర్థ్యం, నాణ్యత హామీ, వ్యవస్థలు సరిగ్గా ఉన్నాయా లేదా అనేది పరిశీలించటంలో ధర్మారెడ్డి విఫలమయ్యారని నిర్ధారించింది. దీని వల్లే మోసపూరిత సంస్థలకు నెయ్యి సరఫరా ఆర్డర్లు లభించాయని తెలిపింది. తన విధులను నిర్వర్తించడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించినందుకు గాను, ధర్మారెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అది సిఫార్సు చేసింది. ఈ మేరకు, పదవీ విరమణ పొందిన ===ూ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది.ఆర్థిక సలహాదారు, చీఫ్ ఎకౌంటింగ్ అధికారి బాలాజీ : అప్పట్లో ఈవోగా పనిచేసిన అనిల్‌కుమార్ సింఘాల్, ఆర్థిక సలహాదారు, చీఫ్ ఎకౌంటింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన ౣా.జగదీశ్వర్‌రెడ్డి, =ూం సుబ్రహ్మణ్యం, నెయ్యి నిపుణుడు బి.సురేంద్రనాథ్, డెయిరీ నిపుణుడు ఎం.విజయభాస్కరరెడ్డిల చర్యలు కల్తీ నెయ్యి సరఫరాకు ఎలా కారణమ య్యాయో కూడా నివేదికలో వివరించింది. వారిలో కొందరిపై చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించింది.కల్తీ నెయ్యి సరఫరాకు ఎలా కారణమయ్యాయో వివరణ : ధర్మారెడ్డి 2019 జులై 12 నుంచి 2022 మే 8 వరకు ఋణ ప్రత్యేకాధికారిగా, అదనపు ఈవోగా పనిచేశారు. 2022 మే 8 నుంచి 2024 జూన్ 10 వరకు అదనపు బాధ్యతలు ఈవోగా పూర్తిగా నిర్వర్తించారు. ఈ హోదాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు, చర్యలే అక్రమాలకు కారణమయ్యాయని ఏకసభ్య కమిషన్ నివేదికలో పేర్కొంది. 2022 ఫిబ్రవరి 14న ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలోనే నెయ్యి సరఫరా టెండరు నిబంధనల సడలింపునకు అనుమతిచ్చారని వెల్లడించింది. 2021 డిసెంబరులో భోలేబాబా డెయిరీకి నెయ్యి సరఫరా కాంట్రాక్టు ఇచ్చారని తెలిపింది.2022 జూన్‌లో దానిపై అనర్హత వేటు వేశారని పేర్కొంది. అయినా నెయ్యి సరఫరా కొనసాగించటానికి ఆ సంస్థకు ధర్మారెడ్డి అనుమతిచ్చారని స్పష్టం చేసింది. భోలేబాబా, వైష్ణవి, ప్రీమియర్ డెయిరీలు కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నాయని 2022 ఆగస్టులోనే తేలినావాటిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టకుండా ఋణకి నెయ్యి సరఫరా కొనసాగించేలా చేశారని ఏకసభ్య కమిషన్ వివరించింది. ఇది తీవ్ర నిర్లక్ష్యమని తేల్చిచెప్పింది. టెండరు నిబంధనల అమలులో ధర్మారెడ్డి విఫలమయ్యారని స్పష్టం చేసింది. ఆయన చర్యల వల్ల అనేక విధానపరమైన లోపాలు తలెత్తాయని, కల్తీ నెయ్యి రాకుండా కాపాడే రక్షణ వ్యవస్థలు నిర్వీర్యమైపోయాయని నివేదికలో కమిషన్ వివరించింది.

## మున్సిపల్ షాపుల అద్దెలు తగ్గించిన ప్రభుత్వం

**అమరావతి, మే 2:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ ఆస్తులు, షాపుల అద్దెలు, లీజులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న లీజు, అద్దెల్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకు న్నారు. ప్రస్తుతం మూడేళ్లకు ఒకసారి 33.50శాతం అద్దెను పెంచేవారు.. ఆ విధానానికి ప్రభుత్వం స్వస్తి చెప్పింది. తాజాగా ఏపీ ప్రభుత్వం కొత్త విధానంలో భాగంగా పాపుల లీజు, అద్దెను



ప్రతి ఏటా 7శాతం పెంచను న్నారు. గతంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో ఈ షాపులు, ఇతర ఆస్తులకు సంబంధించి లీజుల విషయంలో రాష్ట్రంలో ఓ విధానం అంటూ లేదు. దీంతో ఈ అద్దెలు, లీజుల విషయంలో వివాదాలు, కోర్టు కేసులతో తలనొప్పిగా ఉండేది.కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో షాపులు, ఆస్తుల్ని లీజుకు తీసుకున్న వాళ్లు కోర్టులను ఆశ్రయించారు. ఈ క్రమంలో ఏపీ ప్రభత్వానికి దాదాపు రూ.కోటికిపైగా లీజు, అద్దె పెండింగ్ ఉంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ప్రతి ఏటా కొంత అద్దెను కొంత పెంచితే సరిపోతుందని భావించింది. ఏడాదికి 7శాతంగా నిర్ణయించింది.. అప్పుడు ఎలాంటి వివాదాలకు తావుండదని ప్రభుత్వానికి మున్సిపల్‌శాఖ నివేదికను అందజేయడంతో తాజాగా మార్పులు చేశారు.కమర్షియల్ బిజినెస్ కోసం గదుల అప్‌సెట్ ధర మార్కెట్ విలువలో 10శాతం, పరిసర ప్రాంతాల్లో ఉన్న అద్దె, గత అద్దెపై 7శాతం పెంపు ఆధారంగా నిర్ణయిస్తారు. ఈ మూడు ఆప్షన్స్‌లో ఎక్కువగా ఉన్నదానిని పరిగణలోకి తీసుకోనున్నారు. ఫస్ట్ ఫ్లోర్‌లో ఉండే షాపులకు గ్రౌండ్ ఫ్లోర్ కంటే 20శాతం తక్కువ.. పై అంతస్తులకు 30శాతం తక్కువగా అద్దె నిర్ణయిస్తారు. ఒకవేళ ప్రస్తుతం ఉన్న లీజు తీసుకున్న వ్యక్తి ఏటా 7శాతం అద్దెను పెంచేందుకు అంగీకారం తెలిపితే వేలం నిర్వహించరు, లీజును పొడిగిస్తారు. ఒకేసారి మూడేళ్ల వరకు, ఒకవేళ అవసరం అనుకుంటే ప్రభుత్వం అనుమతిస్తే 25 ఏళ్ల వరకు లీజు పొడిగించొచ్చు. అయితే ప్రస్తుతం చాలా షాపులకు లీజు ఒప్పందాలు ఉన్నాయి.. కాబట్టి ఆ తర్వాతే కొత్తగా తీసుకొచ్చిన విధానం అమల్లోకి రానుంది. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త విధానం ద్వారా వ్యాపారులపై భారం పడదు అంటున్నారు. అద్దె చెల్లింపులు సక్రమంగా జరిగి భారీగా ఆదాయం వస్తుందంటున్నారు.

## టీడీపీ సీనియర్ నేత వల్లభనేని బాబురావు కన్నుమూత

**కృష్ణాజిల్లా గుడివాడ, మే2 ():** రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత వల్లభనేని బాబు రావు తుదిశ్వాస విడిచారు. కృష్ణా జిల్లా గుడ్లవ ల్లేరు లోని తన స్వగృహంలో కన్నుమూ శారు. గత కొంతకాలంగా ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. బాబురావు టీడీపీ వ్యవస్థాపక కాలం నుంచి పార్టీలో క్రియాశీలక



నేతగా పనిచేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం ఆయన సేవలంది ంచారు.ఆయన మృతి వార్త తెలియగానే కృష్ణా జిల్లాకు చెందిన కూటమి నేతలు (టీడీపీ, జనసేన, బీజేపీ), కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆయన స్వగృహానికి చేరుకున్నా రు. బాబురావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మరణం జిల్లా రాజకీయాలకు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి తీరని లోటని నేతలు పేర్కొన్నారు. వల్లభనేని బాబురావు మృతిపై పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మంత్రి లోకేశ్ పనితీరు చాలా బాగుంది.. వెంకయ్యనాయుడు ప్రశంసలు

**నెల్లూరు, మే2 :** ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో. వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదు.. (శనివారం) నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో



ఆయన పర్యటించారు. శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు.పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోంది..తిరుమల వేంకటేశ్వరస్వామిని ఏడాదిలో ఒక్కసారి మాత్రమే దర్శించుకోవాలని తాను నిర్ణయం తీసుకున్నానని చెప్పుకొచ్చారు. సమాజం గతితప్పినప్పుడే వారిని సరైన మార్గంలో పెట్టేందుకు దివ్య స్వరూపులైన యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి, పుట్టపర్తి సాయిబాబా, షిర్డీ సాయిబాబా లాంటి అవధూతలు భూమిపైకి వచ్చారని ప్రస్తావించారు. ఏదైనా పని చేయాలంటే మనసులో, కుటుంబంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో కూడా శాంతి ఉండాలని సూచించారు. పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## ఏపీలో వేసవిలో విద్యుత్ కోతల ఉండొద్దు

**అమరావతి, మే2 :** వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. అకాల వర్షాలు, అధిక వేడి వల్ల తాత్కాలిక విద్యుత్ సమస్యలు తలెత్తినా వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. (శనివారం) విద్యుత్ సీఎండీలతో మంత్రి గొట్టిపాటి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు



పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారికంగా లేదా అనధికారికంగా ఏపీలో ఎక్కడా విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు.సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమా చారం చెప్పటంతో పాటు వెంటనే సమస్య పరిష్కరించేలా చూడాలని మంత్రి దిశానిర్దేశం చేశా రు. వేసవి డిమాండ్‌కు తగ్గట్లుగా సరిపడా కరెం ట్ అందుబాటులో ఉన్నా ్కడా ఫిరా ్యదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి ఆరా తీశారు. అధిక ఉష్ణోగ్రతలతో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవటం, అకాల వర్షాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

## కార్మికులకు అపార అవకాశాలు



**అమరావతి, మే 2:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ కార్మికుడిలా శ్రమిస్తూ కార్మికుల భద్రత, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి వాసంశెట్టి శుభాశ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసే లేబర్ అడ్డా నిర్మాణాలు.. అందరికీ పని దొరికేలా చూడటంతో పాటు నైపుణ్య శిక్షణా కేంద్రాలుగానూ మారతాయన్నారు. అమరావతి, పోలవరం సహా వివిధ పెట్టుబడుల నిర్మాణాలకు సంబంధించి కార్మికులకు అపార అవకాశాలు రాష్ట్రంలోనే ఉన్నందున దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వైసీపీ ప్రభుత్వం 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల జీవితాలను చిన్నాభిన్నం చేసిందని మంత్రి విమర్శించారు. ఇసుకను బంగారం చేసి, ఒక ఇటుక కూడా పేర్చక పోగా కార్మికుల భద్రత విషయంలో ఏ మాత్రం చిత్తశుద్ధి లేనట్లుగా గత ప్రభుత్వం వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# ఓట్ల తారుమారుపై టీఎంసీ ఆరోపణ- అదంతా రాజకీయ డ్రామానే

**బంగాల్:** బంగాల్‌లో ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌లపై తృణమూల్ కాంగ్రెస్ చేసిన ఆరోపణలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. అధికార టీఎంసీ చేసిన ఆరోపణలను ఆ రాష్ట్ర ప్రతిపక్ష నేత, బీజేపీ సీనియర్ నాయకుడు సువేందు అధికారి తీవ్రంగా ఖండించారు. ఇవన్నీ రాజకీయ డ్రామా మాత్రమేనని, ప్రచారం కోసం టీఎంసీ చేస్తున్న ప్రయత్నమని ఆయన విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన సువేందు అధికారి, టీఎంసీకి ప్రజల్లో మద్దతు తగ్గిపోయిందని, వచ్చే రోజుల్లో ఆ పార్టీ అధికారాన్ని కోల్పోతుందని అన్నారు."ఇది అంతా డ్రామా మాత్రమే. ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. కేవలం ప్రచారం కోసం ఈ ఆరోపణలు చేస్తున్నారు. వీటికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎన్నికల్లో టీఎంసీ ఓటమి దిశగా వెళ్తోంది. వాళ్లు రాజకీయాలను వృత్తిగా మార్చుకున్నారు. అధికారంలో లేకపోతే పూర్తిగా కూలిపోతారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన సీట్ల కంటే ఎక్కువ స్థానాలు మేము గెలుస్తాం" అని సువేందు అధికారి తెలిపారు.రాష్ట్రంలోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్?ను ఆయన స్వాగతించారు. అయితే ఫల్తా అసెంబ్లీ నియోజకవర్గం మొత్తంలో కూడా జరగాలని



తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. "మగ్రాహట్ వెస్ట్‌లో జరిగిన దాన్ని స్వాగతిస్తున్నాం. డైమండ్ హార్బర్‌లో మరిన్ని బూత్‌లలో, అలాగే ఫల్తా సెగ్మెంట్ మొత్తంలో కనీసం 60 బూత్‌లలో రీ-పోలింగ్ జరగాల్సింది" అని తెలిపారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని ఫల్తా నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ బూత్‌లలో బీజేపీ సింబల్ తామరపువ్వును టేప్‌తో కప్పివేశారని ఆరోపించారు. "వారు (ఈసీఐ) ఏదో ఆలోచిస్తున్నారు, వారికి ఒక పద్ధతి ఉంది. పరిశీలకుడి నివేదిక, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్‌బుక్, సీసీటీవీ ఫుటేజ్ వంటి వాటితో వారికి ఒక వ్యవస్థ ఉంది, దానితో వారు ఆ పని చేస్తున్నారు. నేను ఎన్నికల సంఘాన్ని గౌరవిస్తాను, మమతా బెనర్జీ గౌరవించినంతగా కాదు" అంటూ విమర్శించారు. ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌ల విషయంలో టీఎంసీ తీవ్ర ఆరోపణలు చేసింది. బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు లేకుండానే బ్యాలెట్ బాక్సులు తెరిచారని ఆరోపించింది. ఇది బహిరంగంగా ప్రజాస్వామ్య హత్యేనని టీఎంసీ వ్యాఖ్యానించింది. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో టీఎంసీ ఓ వీడియోను కూడా పోస్టు చేసింది. ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ గదులను అనుమానాస్పదం గా తెరిచినట్లు ఆరోపిస్తూ, ఇది భారీ ఎన్నికల మోసానికి సంకేతమని పేర్కొంది. టీఎంసీ ఆరోపణలను ఖండించిన బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి అయితే టీఎంసీ ఆరోపణలను బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ ఖండించారు. ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌లు పూర్తిగా భద్రంగా ఉన్నాయని, ఇందులో ఎలాంటి వివాదం లేదని స్పష్టం చేశారు. "ఎక్కడా సీసీటీవీలు ఆపలేదు. మొత్తం ఎనిమిది స్ట్రాంగ్‌రూమ్‌లకు సంబంధించిన ప్రత్యక్ష దృశ్యాలు ప్రసారం అవుతున్నాయి. అందులో ఏడూ ఈవీఎంలకు, ఒకటి పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించినవి. మూడు అంచెల భద్రత కల్పించాం. రాజకీయ పార్టీల ప్రతినిధులు బయట కూర్చొని అన్ని చూడొచ్చు" అని అగర్వాల్ పేర్కొన్నారు. ఇక, సాయంత్రం నాలుగు గంటల సమయంలో పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్‌రూమ్‌ను నిబంధనల ప్రకారం తెరిచామని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ముందుగానే సమాచారం ఇచ్చామని అగర్వాల్ చెప్పారు. రిటర్నింగ్ ఆఫీసర్ ద్వారా సమాచారం పంపించామని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ఆరోపణలు సహజమని, కౌంటింగ్ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని చెప్పారు. ఎన్నికలు ఎలా అయితే, ప్రశాంతంగా జరిగాయో, ఓట్ల లెక్కింపూ అలాగే జరుగుతుందని స్పష్టం చేశారు. కాగా, ఇటీవలే బంగాల్‌లో రెండో దశ పోలింగ్ ముగిసింది. అందులో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 92.67 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ముదురుతోంది. మరోవైపు, ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది. దీంతో గెలుపెవరన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది.

# బీజేపీలో చేరిన ఆప్ రాజ్యసభ ఎంపీ అరెస్ట్‌కు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఇటీవల బీజేపీలో చేరిన ఆమ్ ఆద్మీ పార్టీ ( ఆప్ ) రాజ్యసభ సభ్యుడు సందీప్ పాఠక్‌పై పంజాబ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యా యి. ఆయనపై నాన్-బెయిల్‌బుల్ కేసు నమో దైన నేపథ్యంలో అరెస్టును ఎదుర్కొనే అవకాశం ఉంది. దీంతో అరెస్ట్ నుంచి తప్పించుకోడానికి ఆయన శనివారం న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసం నుంచి ఆయన బయటకు వెళ్లినట్టు నివేదికలు చెబుతున్నాయి. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌ను వీడి, బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలలో పాఠక్ కూడా ఒకరు.ఎంపీ పాఠక్ అధికారిక నివాసం వెలుపల భద్రతను పెంచుతున్న దృశ్యాలు, ఆయన ఇంటి వెనుక ద్వారం నుంచి బయటకు వచ్చి కారులో కూర్చోవడం, ఆపై వెళ్లిపోతున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, రహస్య ప్రదేశానికి వెళ్లిపోయా రని, కేసులో ఎంపీకి ఉపశమనం కల్పించేం దుకు బీజేపీ తన లీగల్ టీమ్‌ను రంగంలోకి దింపుతోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే, ఆయనపై ఎందుకు కేసు నమోదయ్యి యరాలేదు.ఆప్ తన సూత్రాలు, విలువలు, మౌలిక నైతికత నుంచి పక్కకు తప్పుకుందని ఆరోపిస్తూ.. రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, క్రికెటర్ హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, స్వాతి మాలివాల్, విక్రమ్‌జిత్ సాహ్నీలు ఏప్రిల్ 24న పార్టీ నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించారు. మాలివాల్




మినహా మిగతా ఆరుగురు పంజాబ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఆప్‌కు చెందిన మొత్తం 10 మంది రాజ్యసభ ఎంపీలలో మూడింట రెండొంతుల మంది పార్టీ మారడంతో ఫిరాయింపుల నిరోధక చట్టం రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం వారిలో ఎవరూ అనర్హతకు గురయ్యే అవకాశం లేదు. దీనిపై మే 5న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుస్తున్నట్టు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రకటించారు. ఇలాంటి చర్యలు ప్రజా తీర్పుకు ద్రోహం చేయడమే అని ఆయన నొక్కి చెప్పారు.ఆప్ నుంచి రాజ్యసభ ఎంపీలు వైదొలగడంతో పంజాబ్ అసెంబ్లీలో మాన్ అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్నారు. మే డే రోజున ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశం సందర్భంగా తీర్మానం పెట్టగా.. మాన్ నెగ్గారు. మొత్తం 117 మంది సభ్యులున్న పంజాబ్‌లో ఆప్‌కి 94 మంది, కాంగ్రెస్‌కు 16, శిరోమణి అకాలీదళ్‌కు మూడు, బీఎస్పీకి ఒకరు, బీజేపీకి ఎమ్మెల్యేలు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే ఉన్నారు.

# అస్సాంలో హోటల్ పాలిటిక్స్ సంకేతాలు.. రంగంలోకి కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ మేకర్ డీకే



**గువాహటి:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 4న వెలువడనుండటంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు పార్టీ ట్రబుల్ షూటర్‌గా పేరున్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను రంగంలోకి దింపింది. ఆయనతో పాటు, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ ఎన్నికల కౌంటింగ్‌కు ముందే పార్టీ అభ్యర్థులను కలుసుకునేందుకు అసోం చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు ఫిరాయింపుల బారిన పడకుండా వారిని కాపాడుకునేందుకు ఇక్కడకు వచ్చినట్టు గువాహటిలో శనివారంనాడు మీడియాతో మాట్లాడుతూ డీకే చెప్పారు.'మా ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఇక్కడకు వచ్చాను. ఎమ్మెల్యేలకు మార్గదర్శకం చేసి పార్టీకి వెన్నుద న్నుగా ఉంటాను. ఎమ్మెల్యేలను కాపాడుకుం టాం' అని డీకే శివకుమార్ చెప్పారు. ఫిరాయిం పుల నుంచి పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు 'హోటల్ పాలిటిక్స్' నడపడంలో డీకే సమర్థుడనే పేరుంది.'ఇండియా' కూటమిదే ప్రభుత్వంఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నా, లేకున్నా వాటిని తాను నమ్మనని, తన అంచనాలు తనకు ఉన్నాయని చెప్పారు. ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలోనూ 'ఇండియా' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని పార్టీ కార్యకర్తలు కూడా ధీమాగా ఉన్నారని చెప్పారు. పార్టీ నాయకులపైన, అస్సాం ఓటర్లపైనా తనకు నమ్మకం ఉందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అది సాకారం అవుతుందని చెప్పారు. కాగా, రాష్ట్ర నాయకత్వం, పార్టీ అభ్యర్థులతో తాను, డీకే శివకుమార్ ఈరోజు సమావేశమవుతున్నట్టు భూపేష్ బఘేల్ తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి కాపీ-పేస్ట్ వ్యవహారమని, ఎన్నడూ నిజం కావని అభిప్రాయం వ్యక్తం చేశారు.అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే వరుసగా మూడోసారి కూడా అధికారాన్ని నిలబెట్టుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. 126 సీట్లలో ఎన్డీయే 88 నుంచి 100 సీట్లు గెలుచుకుంటుందని, కాంగ్రెస్‌కు 24-36 సీట్లు వస్తాయని 'యాక్సిస్ మై ఇండియా' జోస్యం చెప్పింది.

# 'ఓట్ల లెక్కింపు విషయంలో ఈసీ నిర్ణయమే ఫైనల్'- మమతా సర్కార్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు

**బంగాల్:** బంగాల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కేవలం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులనే నియమించారని టీఎంసీ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా లేదని అభిప్రాయపడింది. కేవలం కేంద్రప్రభుత్వ పూల్ నుంచే సిబ్బందిని ఎంచుకునే అధికారం ఈసీకి ఉందని సుప్రీం తెలిపింది. ఓట్ల లెక్కింపు సమయంలో టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారు కాబట్టి ఆందోళన అవసరం లేదని పేర్కొంది.కౌంటింగ్ కేంద్రాల వద్ద కేంద్ర ప్రభుత్వ సిబ్బందిని నియమించాలన్న ఈసీ నిర్ణయాన్ని టీఎంసీ అంతకుముందు కలకత్తా హైకోర్టులో సవాల్ చేసింది. వారిని సూపర్‌వైజర్లుగా, అసిస్టెంట్లుగా నియమిస్తే బీజేపీకి అనుకూలంగా పనిచేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసి ంది. అయితే ఈసీ నిర్ణయాన్ని హైకోర్టు సమర్థిం చడంతో టీఎంసీ సుప్రీంను ఆశ్రయించింది. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్లుగా కేంద్ర అధికారులు ఉన్నా, మళ్లీ అదనంగా కేంద్ర సిబ్బందే ఎందుకని ప్రశ్నించింది. ఈసీ సర్క్యులర్ ప్రకారం రాష్ట్ర అధికారులను చేర్చుకోవాల్సి ఉన్నా, వారిని నియమించడం లేదని ఆరోపించింది. ఈ సమయంలో ఎన్నికల



కమిషన్ న్యాయవా దులు స్పందించారు. ఓట్ల లెక్కింపుపై పూర్తి పర్యవేక్షణ అధికారం రిటర్నింగ్ అధికారికే ఉంటుందని, ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అని గుర్తుచేశారు. కాబట్టి టీఎంసీకి అనుమానం అవసరం లేదని ఈసీ కోర్టుకు తెలిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం, ఈసీతో ఏకీభవించింది.'ఓట్ల లెక్కింపు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారు' ఈ సందర్భంగా, ఎన్నికల సంఘం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది డీ.ఎస్. నాయుడు, రిటర్నింగ్ అధికారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అని, ప్రభుత్వ ఉద్యోగులను ఏ విభాగం నుంచైనా సిబ్బందిని నియమించే అధికారం ఆయనకు ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని చెప్పారు. ప్రతి అభ్యర్థికి వారి స్వంత కౌంటింగ్ ఏజెంట్ కూడా ఉంటారని తెలిపారు. అలాగే, టీఎంసీ ఆందోళనలు నిరాధారమైనవని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి బదులుగా కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల నుంచి లెక్కింపు ఎ, సహాయకులను నియమించాలన్న ఈసీ నిర్ణయంలో ఎలాంటి చట్టవిరుద్ధత లేదని పేర్కొంటూ టీఎంసీ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఆ పిటిషన్‌ను ఏప్రిల్ 30న కోల్?కతా హైకోర్టు కొట్టివేసింది. దీంతో మమత సుప్రీం ఆశ్రయించిన నేపథ్యంలో న్యాయస్థానం ఈ విధంగా స్పందించింది.మమతకు న్యాయపరమైన దెబ్బ! మరోవైపు, మమతా దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చడంపై బీజేపీ స్పందించింది. కోర్టు నిర్ణయం మమతా బెనర్జీకి న్యాయపరమైన ఎదురుదెబ్బ అని బీజేపీ సీనియర్ నాయకుడు అమిత్ మాల్వీయా పేర్కొన్నారు. అయితే, మాల్వీయా వ్యాఖ్యలపై టీఎంసీ నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ-వేడెక్కిన రాష్ట్ర రాజకీయాలుకాగా, 294 అసెంబ్లీ స్థానాలకు గానూ బంగాల్ అసెంబ్లీకి ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరిగింది. అయితే, మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఈ క్రమంలో మరో కీలక పరిణామం జరిగింది. అయితే, బంగాల్?లోని రెండు నియోజక వర్గాల్లో ఎన్నికల అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో మళ్లీ ఎన్నికలు (రీపోలింగ్?) నిర్వహించారు ఈసీ అధికారులు. మగ్రాహా? పశ్చిమ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 11 పోలింగ్ కేంద్రాల్లో, డైమండ్ హార్బర్‌లోని 4 బూత్?ల్లో రీపోలింగ్ నిర్వహించారు.

# ఇరాన్‌తో యుద్ధం ముగిసిందన్న వైట్‌హౌస్ కాంగ్రెస్ అనుమతి అవసరం లేదంటూ ట్రంప్ వాదన

**అమెరికా:** ఇరాన్‌తో యుద్ధం పై అమెరికా కీలక ప్రకటన చేసింది.. ఇరాన్‌తో యుద్ధం ఆపేసి నట్లు వైట్ హౌస్ కాంగ్రెస్‌కు తెలిపింది. ఏప్రి ల్‌లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంతోనే యుద్ధం ముగిసినట్లు ప్రకటించింది. 60 రోజుల గడువు (వార్ పవర్స్ యాక్ట్ ప్రకారం) మే 1తో ముగియడంతో ప్రకటన చేశారు. గత నెలలో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినప్పటి నుంచి దాడులు జరగలేదని.. ఇరాన్‌తో ముప్పు తొలగిపోలేదంటున్నారు ట్రంప్. ఆ దేశ నాయకత్వం గందరగోళంలో ఉందని.. తాము దాడులు ఆపినంత మాత్రాన.. యుద్ధం ముగిసి నట్లు కాదన్నారు. ఇరాన్ కొత్త ప్రతిపాదనను పంపిందని.. కానీ తాను ఆ ప్రతిపాదనతో సంతృప్తిగా లేనని.. ఏం జరుగుతుందో చూద్దామన్నారు.ఇరాన్‌తో యుద్ధానికి అనుమతి పొందాల్సిన అవసరం లేకుండా అమెరికా



జాగ్రత్త పడింది. ఇరాన్‌పై తాము చేస్తున్నది యు ద్ధమే కాదంటున్నారు అధ్యక్షుడు ట్రంప్. యుద్ధంపై 60 రోజుల్లోగా కాంగ్రెస్ అనుమతి తీసుకోవాలని చెప్పడం చట్ట విరుద్ధమని అమెరికా అధ్యక్షుడి వాదన. సెనెట్‌లో విచారణకు హాజరైన అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్.. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్య 60 రోజులకు మించి కొనసాగలేదన్నారు. అందుకే 1973 నాటి చట్టానికి అనుగుణంగా ఆ యుద్ధానికి కాంగ్రెస్ అనుమతి పొందాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 60రోజుల్లోగా చట్టసభ ఆమోదం పొందాలన్న నిబంధన ప్రస్తుతానికి వర్తించదన్నారు. 1973 చట్టం ప్రకారం అమెరికా ఏదైనా దేశంపై సైనిక చర్యకు దిగితే 60 రోజుల్లోగా అమెరికా చట్టసభ కాంగ్రెస్ అనుమతి తీసుకోవాలి.. లేకపోతే యుద్ధం ఆపేయాలన్న నిబంధ ఉంది. వాస్తవానికి అమెరికా ఫిబ్రవరి 28న ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించగా.. చట్టసభ కాంగ్రెస్‌కు మార్చి 2న అధికారికంగా సమాచారం ఇచ్చింది. ఈ క్రమంలో శు క్రవారంతో 60 రోజులు పూర్తవుతోంది. అయితే ఇరాన్‌పై చేప ట్టిన సైనిక చర్య గడువుకు మించి కొనసా గలేదని.. అందుకే కాంగ్రెస్ అనుమతి అవసరం లేదనేది ట్రంప్ వాదన. ప్రతిపక్ష డెమోక్రాట్లు 60 రోజుల అనుమతి వాదన చేస్తున్నారని.. వాళ్లసలు దేశ భక్తులే కాదని ట్రంప్ ఘాటుగా స్పందించారు.ఇదిలా ఉంటే అమెరికా అధ్యక్షు డు ట్రంప్ ఈయూపై మరోసారి సుంకాల మోత మోగించారు. అమెరికాతో ఈయూ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈయూ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే కార్లు, ట్రక్కులపై సుంకాన్ని 25 శాతానికి పెంచుతు న్నట్లు ప్రకటించారు. అమెరికా తీసుకున్న నిర్ణయంతో ఆయా దేశాల్లో ఆటోమొబైల్ రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు. అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే ఎవరికైనా ఇలాంటి చర్యలు తప్పవని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.

# ఐఐటీ జోధ్‌పూర్‌లో తాగునీటి సమస్య.. వాటర్ ట్యాంకర్ వద్ద క్యూ కట్టిన విద్యార్థులు

**జైపూర్:** ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఐఐటీ జోధ పూర్‌లో తాగునీటి సమస్య కొరత ఏర్పడింది. దీంతో క్యాంపస్‌కు వాటర్ ట్యాంకర్ తెప్పించా రు. ఈ నేపథ్యంలో నీటిని పట్టుకునేందుకు విద్యార్థులు క్యూకట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. జాతీయ ప్రాముఖ్యత కలిగిన రాజస్థాన్‌లోని ఐఐటీ జోధ్ పూర్‌లో తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాల పరంగా పలు సమస్యలున్నాయి. ఈ నేపథ్యంలో చదువు, పరిశోధనలపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. తాగునీటి కొరత నేపథ్యంలో వాటర్ ట్యాంకర్ నుంచి నీటిని పట్టుకునేందుకు పోటీప డ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, ఐఐటీ జోధ్‌పూర్ డైరెక్టర్ అవినాష్ కుమార్ అగర్వాల్ దీనిపై స్పందించారు. రాజస్థాన్‌లో శుభ్రమైన నీటి సరఫరా లేని ఏకైక కేంద్ర సంస్థ ఐఐటీ



జోధ్‌పూర్ మాత్రమే అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నీటి సరఫరా జరుగుతున్నట్లు చెప్పారు. అయితే వోల్టేజ్ హెచ్చుతగ్గుల కారణ ంగా పంపింగ్ స్టేషన్‌లోని మోటార్ దెబ్బతి నడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ందని అన్నారు.మరోవైపు సిబ్బంది 30 గంటలు శ్రమించారని, నీటి సరఫరాను పునరుద్ధరి ంచారని ఐఐటీ జోధ్‌పూర్ డైరెక్టర్ వివరిం చారు. నీటి సరఫరా అంతరాయం సమ యం లో సుర్‌పురా గ్రామం నుంచి వాటర్ ఏర్పాటు చేసుకోవాల్సి వస్తున్నదని వాపోయారు..

# ఊరేగింపుగా పెళ్లికి వెళ్తున్న వరుడు.. కాల్పులు జరిపి హత్య

**లక్నో:** ఒక వరుడు తన బంధువులతో కలిసి ఊరేగింపుగా పెళ్లి వేదిక వద్దకు బయలుదేరాడు. మార్గమధ్యలో కొందరు వ్యక్తులు అతడిపై కాల్పులు జరిపి పారిపోయారు. బుల్లెట్ గాయాలైన వరుడు కారులోనే కుప్పకూలి మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బదౌర్ గ్రామానికి చెందిన 27 ఏళ్ల ఆజాద్ బింద్ శుక్రవారం పెళ్లికొడుకుగా ముస్తాబయ్యాడు. తన బంధువులతో కలిసి ఊరేగింపుగా కారులో పెళ్లి వేదిక వద్దకు బయలు దేరాడు.కాగా, శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ముఖానికి ముసుగులు ధరించిన వ్యక్తులు బైక్‌పై వచ్చారు. వరుడు ఉన్న కారును అడ్డగించారు. ఆజాద్ బింద్‌పై పలు రౌండ్లు కాల్పులు జరిపి పారిపోయారు. వధువు బంధువైన ప్రియుడు వరుడ్ని హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు.ఫోన్ కాల్స్ పరిశీలిస్తామని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని పోలీస్ అధికారి తెలిపారు.

# ఇద్దరు మోస్ట్ వాంటెడ్ ఆర్థిక నేరగాళ్ల అరెస్టు.

**న్యూఢిల్లీ:** ఇద్దరు మోస్ట్ వాంటెడ్ నేరస్తులను భారత్ పట్టుకున్నది. యూఏఈ అధికారుల సహకారంతో వాళ్లను అరెస్టు చేశారు. దొంగ పాస్‌పోర్టు రాకెట్ నడిపిన కేసులో అలోక్ కుమార్.. ఎస్బీఐ బ్యాంకులో 2672 కోట్ల మోసానికి పాల్పడిన కమలేశ్ పరేక్‌ను భారత్ అరెస్టు చేసింది. యూఏఈ నుంచి ఆ ఇద్దర్నీ భారత్‌కు తీసుకువచ్చారు. వేర్వేరు ఆపరేషన్స్ నిర్వహించి ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. సీబీఐతో పాటు విదేశాంగ శాఖ





ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నది. నకిలీ పాస్‌పోర్టు రాకెట్ నడిపిన అలోక్ కుమార్ అలియాస్ యశ్‌పాల్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కోట్లల్లో బ్యాంకు మోసాలకు పాల్పడ్డ కమలేశ్ పరేక్‌ను కూడా యూఏఈలోనే అరెస్టు చేశారు. ఆర్థిక నేరగాళ్ల విషయంలో భారత్ సీరియస్‌గా ఉన్న విషయం తెలిసిందే.అలోక్ కుమార్ అలియస్ యశ్‌పాల్ సింగ్.. హర్యానా పోలీసుల వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. అతనిపై చీటింగ్, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర కేసులు ఉన్నాయి. క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న నేరగాళ్లకు ఫేక్ ఐడీ, విదేశీ అడ్రస్‌లతో పాస్‌పోర్టులు ఇప్పించాడతను. ఆ రాకెట్‌లో అలోక్ ప్రధాన నిందితుడు. కొందరికి ఇమ్మిగ్రేషన్ ఇప్పించినట్లు కూడా అతనిపై అభియోగాలు ఉన్నాయి.

# రిటైర్మెంట్ ఆలోచన లేదు: స్టార్క్



ఐపీఎల్ 2026లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. సుదీర్ఘ విరామం, గాయాల తర్వాత ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ స్టేడియంలో అడుగుపెట్టాడు. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో మిచెల్ స్టార్క్ తన రీ-ఎంట్రీని ఘనంగా చాటుకున్నాడు. రాజస్థాన్ బ్యాటర్లను వణికించి 3 కీలక వికెట్లు పడగొట్టి ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు.అయితే మ్యాచ్ సమయంలో స్టార్క్ బౌలింగ్ చేతికి భారీగా కట్లు ఉండటం చూసి అతని ఫిట్ నెస్ ఇంకా పూర్తిస్థాయిలో లేదని.. త్వరలోనే ఆయన ఆటకు స్వస్తి పలుకుతాడని సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.ఈ పుకార్లకు మిచెల్ స్టార్క్ మ్యాచ్ అనంతరం ముగింపు పలికాడు. తన రిటైర్మెంట్ గురించి వస్తున్న వార్తలపై స్పందిస్తూ.. “ప్రస్తుతానికి నాకు అలాంటి ఆలోచనే లేదు. చేతికి కట్లు ఉండటం చూసి రిటైర్మెంట్ గురించి మాట్లాడటం కాస్త వింతగా ఉంది. నేను ఇంకా ఆ దశకు చేరుకోలేదని భావిస్తున్నాను” అని మిచెల్ స్టార్క్ స్పష్టం చేశాడు. గత కొన్ని నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉండి.. కేవలం ఫిట్‌నెస్, గాయాల నుంచి కోలుకోవడంపైనే దృష్టి సారించానని, ఇప్పుడు మైదానంలోకి తిరిగి రావడం తనలో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని స్టార్క్ కుండబద్దలు కొట్టాడు. 35 ఏళ్ల వయసులో కూడా తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని ఈ సందర్భంగా స్టార్క్ చాటిచెప్పాడు.రాజస్థాన్ ఇన్నింగ్స్ ప్రారంభమైన మొదటి ఓవర్‌లోనే మిచెల్ స్టార్క్ తన సత్తా ఏంటో చూపించాడు. యువ సంచలనం యశస్వి జైస్వాల్ మొదటి రెండు బంతుల్లోనే భారీ సిక్సర్‌తో స్టార్క్‌ను స్వాగతించినప్పటికీ.. స్టార్క్ మాత్రం తడబడలేదు. మూడో బంతికే అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను ఔట్ చేసి ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆ తర్వాత సెంచరీకి చేరువవుతున్న రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్‌తో పాటు రవీంద్ర జడేజా వికెట్లను కూడా తీసి రాజస్థాన్ స్కోరు వేగానికి బ్రేకులు వేశాడు. 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టి తన రాకను ఘనంగా చాటాడు.దాదాపు 3 నెలల పాటు ఏ బ్యాటర్‌కు బౌలింగ్ చేయకుండా నేరుగా ఐపీఎల్ లాంటి హై-వోల్టేజ్ టోర్నీలో ఆడటం అంత సులభం కాదని స్టార్క్ అంగీకరించాడు. “బౌలింగ్ స్పీడ్ అందుకోవడానికి, మ్యాచ్ రిథమ్‌లోకి రావడానికి ఈ మ్యాచ్ నాకు బాగా ఉపయోగపడింది. నా మోచేయి గాయం కారణంగా కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ.. దానికి తగ్గట్టుగా బౌలింగ్ శైలిని మార్చుకుంటున్నాను. ఈ విజయం జట్టుకు ఎంత ముఖ్యమో, నా ఆత్మవిశ్వాసానికి కూడా అంతే ముఖ్యం. రాబోయే మ్యాచ్‌ల్లో నా బౌలింగ్ ప్రదర్శన మరింత మెరుగుపడుతుందని నమ్ముతున్నాను” అని స్టార్క్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

# వైభవ్ సూర్యవంశీని చూసి భయపడ్డాను

### వైభవ్ సూర్యవంశీ భయం లేని ఆటగాడు

### ఢిల్లీ స్టార్ పేసర్ కైల్ జేమీసన్ ప్రశంసా



వైభవ్ సూర్యవంశీ ఆటతీరును ప్రశంసించాడు. “నా జీవితంలో 15 ఏళ్ల పిల్లాడిని చూసి ఇంతలా భయపడతానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ వైభవ్ భయం లేని ఆటగాడు. అతని కోసం మేము ప్రత్యేక ప్రణాళికలు రచించాం. రాజస్థాన్ జట్టుకు ఓపెనర్లు వైభవ్, జైస్వాల్ ఇచ్చే ఆరంభం చాలా కీలకం. అందుకే వారిని త్వరగా ఔట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ ప్లాన్ వర్కౌట్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది. అందుకే అలా సెలబ్రేషన్ చేశాను.” అని కైల్ జేమీసన్ పేర్కొన్నాడు.రాజస్థాన్ రాయల్స్ జట్టు టాపార్డర్‌ను దెబ్బతీయడమే తమ ప్రధాన ఉద్దేశమని జేమీసన్ వివరించాడు. పవర్‌ప్లేలో పరుగుల వేగాన్ని అడ్డుకోవడానికి మిచెల్ స్టార్క్, తాను కలిసి చేసిన ప్రయత్నం ఫలించిందని చెప్పాడు. స్టార్క్ హై ఫుల్ టాస్‌తో ఒక వికెట్ తీయగా.. తాను అద్భుతమైన యార్కర్‌తో వైభవ్ వికెట్ తీయడం వల్ల రాజస్థాన్ భారీ స్కోరు చేసే అవకాశాన్ని అడ్డుకోగలిగామని తెలిపాడు. జేమీసన్ మాటలు ఎలా ఉన్నా.. మైదానంలో అతను ప్రదర్శించిన దూకుడును బీసీసీఐ తీవ్రంగా పరిగణించింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు అతనికి ఓ డెమెరిట్ పాయింట్‌తో పాటు జరిమానా కూడా విధించింది. జేమీసన్ కూడా తన తప్పును అంగీకరించడంతో మ్యాచ్ రిఫరీ శిక్షను ఖరారు చేశారు. ఢిల్లీ మ్యాచ్ గెలిచినప్పటికీ, జేమీసన్ ప్రవర్తన మాత్రం ఈ మ్యాచ్‌లో ఓ మాయని మచ్చలా మిగిలిపోయింది.



# రఫ్ఫాడించిన రాహుల్, నిస్సంక

రాజస్థాన్ రాయల్స్?పై దిల్లీ క్యాపిటల్స్ రఫ్ఫాడించింది. గత మ్యాచ్‌లో ఆర్సీబీపై 75 పరుగులకే కుప్పకూలిన దిల్లీ రాజస్థాన్‌పై పంజా విసిరింది. 226 పరుగుల భారీ టార్గెట్‌ను సైతం అలవోకగా ఛేదించింది. ఫలితంగా హ్యాట్రిక్ ఓటముల తర్వాత గెలుపు బాట పట్టింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (75 పరుగులు), పాథుమ్ నిస్సంక (62 పరుగులు) మెరుపు హాఫ్ సెంచరీలతో రాణించడంతో భారీ ఛేదనను దిల్లీ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రాజస్థాన్ బౌలర్లలో రవీంద్ర జడేజా, తుషార్ దేశ్‌పాండే, జోఫ్రా ఆర్చర్ తలో 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. కెప్టెన్ రియాన్ పరాగ్ (90 పరుగులు) సత్తా చాటాడు. ధ్రువ్ జురెల్ (42 పరుగులు) రాణించాడు. చివర్లో డొనొవన్ ఫరీర్ (47 పరుగులు, 14 బంతుల్లో) రెచ్చిపోయాడు. దీంతో రాజస్థాన్‌కు భారీ స్కోర్ దక్కింది. దిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3, కైల్ జెమీసన్, అక్షర్ పటేల్, నటరాజన్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో దిల్లీ ప్లేఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఆ జట్టు ఇప్పటిదాకా 9 మ్యాచ్‌లు ఆడగా నాలుగింట్లో నెగ్గింది. ఐదు మ్యాచ్‌ల్లో ఓడింది. 8 పాయింట్లతో ప్రస్తుతం ఆరో స్థానానికి దూసుకెళ్లింది. మరోవైపు, రాజస్థాన్ 10 మ్యాచ్‌ల్లో నాలుగో ఓటమితో నాలుగో ప్లేస్‌లో కొనసాగుతోంది.

# బ్యాట్‌తో కుల్దీప్ ముఖంపై కొట్టబోయిన జడేజా..



ఐపీఎల్ 2026లో భాగంగా నిన్న రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సంఘటన జరిగింది. రాజస్థాన్ టీమ్‌కు చెందిన రవీంద్ర జడేజా, ఢిల్లీ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మధ్య ఈ ఘటన జరిగింది. అయితే వీరిద్దరూ కొట్టుకునే స్థాయికి వెళ్లారని చూపరులకు కనిపిస్తుంది. కానీ, అక్కడ జరిగింది అందుకు పూర్తి విరుద్ధం. రాజస్థాన్ రాయల్స్ జట్టు బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో ధ్రువ్ జూరెల్ అవుటైన తర్వాత 12వ ఓవర్‌లో జడేజా బ్యాటింగ్‌కు వచ్చాడు. అదే సమయంలో ఈ విచిత్ర సంఘటన జరిగింది. రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్‌లు ఒకరినొకరు సరదాగా ఆటపట్టించుకోవడం కనిపించింది. ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కుల్దీప్ తన వైపు రావడం గమనించిన జడేజా, తన టీమ్‌ఇండియా పార్ట్‌నర్‌ను భయపెట్టాలనే ఉద్దేశంతో వ్యూహాత్మకంగా బ్యాట్ ఝుళిపించాడు. అయితే, కుల్దీప్ ఏమాత్రం చలించకుండా, జడేజా భుజాలపై చేతులు వేసి తేలికగా నెట్టాడు. జడేజా తన బ్యాట్‌ను అంపైర్‌తో తనిఖీ చేయించుకోబోతుండగా, కుల్దీప్ అతడిని పట్టుకుని మళ్లీ నెట్టాడు. వారి మధ్య జరిగిన ఈ సరదా వాగ్వాదం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇదిలా ఉండగా.. ఈ మ్యాచ్ ద్వారా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు వరుసగా మూడు ఓటముల పరంపరకు ముగింపు పలికి, ఐపీఎల్‌లో తమ అత్యధిక విజయవంతమైన ఛేజింగ్‌ను పూర్తి చేసింది. జైపూర్‌లో 226 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తున్న క్రమంలో, ఓపెనర్లు కేఎల్ రాహుల్, పతుమ్ నిస్సంకల అర్ధశతకాల చెలరేగిన వేళ రాజస్థాన్ రాయల్స్ జట్టుపై ఢిల్లీ ఘనవిజయం సాధించింది. పతుమ్ నిస్సంక 33 బంతుల్లో 62 పరుగులతో ఛేజింగ్‌లో రాజస్థాన్ జట్టుపై అద్భుతమైన ఆరంభాన్ని అందించగా, కేఎల్ రాహుల్ 40 బంతుల్లో 75 పరుగులు చేసి ఢిల్లీని విజయానికి చేరువ చేశాడు. నిస్సంకతో కలిసి 110 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పిన సమయంలో రాహుల్ అతనికి సహకరించినప్పటికీ, నిస్సంక అవుటైన తర్వాత డీసీ ఇన్నింగ్స్‌కు ఎంతో అవసరమైన ఊపునిచ్చాడు. చివరికి, నితీష్ రాణా (33), అశుతోష్ శర్మ (25లి), ట్రిస్టన్ స్టబ్స్ (18లి) అందించిన విలువైన ఇన్నింగ్స్‌తో రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ 50 బంతుల్లో 90 పరుగులు చేసి ఫామ్‌లోకి తిరిగి వచ్చాడు. ఇది ఈ సీజన్‌లో అతని మొదటి యాభైకి పైగా స్కోరు. అదే సమయంలో, డోనోవన్ ఫెరీరా 14 బంతుల్లో 47 నాటౌట్ పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో, బ్యాటింగ్ ఎంచుకున్న == జట్టు 225/6 అనే బలమైన స్కోరును నమోదు చేసింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో ‘వేపింగ్’ చేస్తూ పట్టుబడి జరిమానాకు గురైన పరాగ్, తొలి రెండు ఓవర్లలోనే యశస్వి జైస్వాల్ (6), వైభవ్ సూర్యవంశీ (4) అవుటైన తర్వాత, ధృవ్ జురెల్ (42)తో కలిసి ఇన్నింగ్స్‌ను పటిష్టం చేశాడు.

# మీరు చదివే ప్రతిదానిని నమ్మకండి

### - క్రీడా వ్యాఖ్యాత యెషా సాగర్



గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఒక యువ క్రికెటర్ మరియు మహిళా యాంకర్ మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని, అందులో ఆ క్రికెటర్ ఆమెను తీవ్రంగా నియంత్రిస్తున్నాడని వార్తలు గుప్పుమన్నాయి. జర్నలిస్ట్ అభిషేక్ త్రిపాఠి చేసిన కొన్ని పరోక్ష వ్యాఖ్యలు ఈ వివాదానికి ఆజ్యం పోశాయి. అధికారికంగా పేర్లు వెల్లడించనప్పటికీ, నెటిజన్లు మాత్రం ఆ జంట సమీర్ రిజ్వీ, యెషా సాగర్ అని ఒక నిర్ణయానికి వచ్చేశారు.సమీర్ రిజ్వీ తనపై మత మార్పిడి కోసం ఒత్తిడి చేస్తున్నాడని, క్రీడా వ్యాఖ్యాతగా పని చేస్తున్న సమయంలో ఇతర క్రికెటర్లతో షేక్ హ్యాండ్ చేయకుండా కేవలం నమస్కారం మాత్రమే చేయాలని షరతులు విధించాడని వార్తలు వచ్చాయి. అంతేకాకుండా, ఆమె సామాజిక మాధ్యమ ఖాతాల నుంచి కొన్ని రకాల ఫొటోలను తొలగించాలని కూడా ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇవి అత్యంత సున్నితమైన అంశాలు కావడంతో ఈ వివాదం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది.ఈ వివాదం మరింత ముదురుతుండటంతో యెషా సాగర్ తన సోషల్ మీడియా వేదికగా ఒక రహస్య సందేశాన్ని పంచుకున్నారు. “సోషల్ మీడియాలో మీరు చూసే లేదా చదివే ప్రతిదానిని నమ్మకండి” అని ఆమె పేర్కొన్నారు. దీని ద్వారా సమీర్ రిజ్వీతో తనపై వస్తున్న ఆరోపణలను ఆమె పరోక్షంగా ఖండించారు. అయితే, సమీర్ రిజ్వీ ఇప్పటివరకు ఈ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇరు పక్షాలు ప్రస్తుతం ఈ సున్నితమైన అంశంపై మౌనాన్ని పాటిస్తున్నాయి. యెషా సాగర్ ప్రముఖ క్రీడా వ్యాఖ్యాత, మోడల్. పంజాబ్‌లోని లూథియానాలో జన్మించిన ఆమె, ఉన్నత చదువుల కోసం కెనడా వెళ్లారు. తొలుత పంజాబీ మ్యూజిక్ వీడియోల ద్వారా గుర్తింపు పొందిన ఆమె, తర్వాత క్రీడా రంగంపై ఆసక్తితో వ్యాఖ్యాతగా మారారు. గ్లోబల్ టీ20 కెనడా, యూపీ టీ20 లీగ్, మహిళా ప్రీమియర్ లీగ్ వంటి వేదికలపై ఆమె పనిచేశారు. నివేదికల ప్రకారం, యూపీ టీ20 లీగ్ సమయంలో సమీర్ రిజ్వీతో ఆమెకు పరిచయం ఏర్పడింది. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో సమీర్ రిజ్వీ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున అద్భుతంగా రాణిస్తున్నారు. ఇప్పటివరకు ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో 149.28 స్ట్రైక్ రేట్‌తో 209 పరుగులు చేశారు. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడినప్పటికీ, ఈ ఏడాది ఢిల్లీ జట్టులో ఆయన కీలక ఆటగాడిగా మారారు.




## జూన్ 26న లెనిన్ విడుదల

'ఏజెంట్'వంటి డిజాస్టర్ తర్వాత 'లెనిన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాడు అఖిల్ అక్కినేని. ఇటీవల ఈ చిత్రం గురించి కింగ్ నాగార్జున పాజిటివ్‌గా స్పందించడంతో.. అక్కినేని అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మురళి కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై టాలీవుడ్ వర్గాల్లో ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. ఇది అఖిల్ కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రమవుతుందని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. అయితే లెనిన్ సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ఇప్పుడు తెరపడింది. లెనిన్ వాయిదా పడుతందనే వార్తలు వచ్చినప్పటికీ.. తాజాగా పరిస్థితులు అనుకూలించాయి. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాను జూన్ 4న విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో ఎలాంటి పోటీ లేకుండా జూన్ 26న 'లెనిన్' సోలోగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు మార్గం సుగమమైంది. ఇతర పెద్ద సినిమాల పోటీ లేకపోవడం లెనిన్‌కు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.


-----

# ఆస్కార్ అవార్డుల్లో సరికొత్త నిబంధనలు

## టాలెంట్‌ను ప్రోత్సహించే విధంగా మార్పులు

ద

ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల 99వ ఎడిషన్ కోసం అకాడమీ సరికొత్త నిబంధనలను తీసుకువచ్చింది. 2027 ఆస్కార్ అవార్డులకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ యాక్టింగ్, అంతర్జాతీయ సినిమాలు, సాంకేతిక విభాగాల్లో కీలక మార్పులు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒకే నటుడు ఒకే జాబితాలో రెండు వేరువేరు సినిమాలకు నామినేట్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ నటీనటులు ఒక విభాగంలో ఒక సినిమాకు మాత్రమే నామినేట్ అయ్యే అవకాశం ఉండేది. దీనివల్ల టాలెంట్ ఉన్న నటులు ఒకే ఏడాది ఎన్ని చిత్రాల్లో గొప్ప ప్రదర్శనలు ఇచ్చినా, ఏదో ఒకదానితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఇకపై ఈ నిబంధనను తొలగించి ఎన్ని సినిమాలకు అయినా నామినేట్ చేసుకునే అవకాశాన్ని అకాడమీ కల్పించింది. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో కూడా అకాడమీ కీలక మార్పులు చేసింది. ఒక దేశం నుంచి ఇప్పుడు ఒకటి కంటే ఎక్కువ సినిమాలు నామినేషన్లకు అర్హత సాధించొచ్చు. అలాగే, కేన్స్ లాంటి ప్రముఖ అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో అగ్ర పురస్కారాలు అందుకున్న సినిమాలు నేరుగా ఆస్కార్ బరిలో పోటీపడే అవకాశాన్ని కూడా అకాడమీ కల్పించింది. మరోవైపు అంతర్జాతీయ సినిమా కేటగిరీలో ట్రోఫీపై దేశం పేరుతో పాటు దర్శకుడి పేరును కూడా ముద్రించనున్నారు. సినిమా రంగంలో పెరుగుతున్న కృత్రిమ మేధ వినియోగంపై అకాడమీ కఠిన నిర్ణయం తీసుకుంది. రైటింగ్ (స్క్రీన్‌ప్లే) విభాగంలో రచయితలు రాసిన కథలను మాత్రమే పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపింది. ఏఐ సహాయంతో రాసిన వాటిని అనుమతించబోమని వెల్లడించింది. యాక్టింగ్‌లో కూడా కృత్రిమ మేధతో సృష్టించిన సీన్స్, మార్పులు చేసిన ప్రదర్శనలను అంగీకరించబోమని స్పష్టం చేసింది (ంఞజీటıపా ఃజీనిబ ంఎ). నటీనటులు నేరుగా చేసిన ప్రదర్శనలకే అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈ నిబంధనలు అమలుకానున్నాయి. 99వ ఆస్కార్ అవార్డుల వేడుక మార్చి 14న లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరగనుంది.



## బోల్డ్ సీన్స్‌పై కియారా యూ టర్న్




కన్నడ స్టార్ యష్ హీరోగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ కలిసి నటిస్తున్న టాక్సిక్ సినిమా తాజాగా సోషల్ మీడియాలో భారీ చర్చకు దారి తీసింది. ముఖ్యంగా సినిమాలోని బోల్డ్ కంటెంట్, దాని చుట్టూ తిరుగుతున్న గాసిప్‌లు, మరియు హీరోయిన్ కెరీర్‌పై దీని ప్రభావం.. ఇవన్నీ కలిపి ఈ ప్రాజెక్ట్‌ను మరింత హాట్ టాపిక్‌గా మార్చాయి. రీసెంట్ టైమ్స్ లో ఇండియన్ సినిమాల్లో బోల్డ్ కంటెంట్ పెరుగుతుందనేది స్పష్టమైన ట్రెండ్. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, గ్లోబల్ కంటెంట్ ఎక్స్‌పోజర్ కారణంగా డైరెక్టర్లు మరింత రియలిస్టిక్, ఎమోషనల్ మరియు బోల్డ్ ట్రీట్‌మెంట్ వైపు మళ్లుతున్నారు. అయితే ఈ విషయంలో ఆడియన్స్ యాక్సెప్టెన్స్ మాత్రం ఇంకా మిక్స్డ్ గానే కనిపిస్తోంది. అర్బన్ ఆడియన్స్ ఈ మార్పులను స్వాగతిస్తున్నా, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మాత్రం ఇంకా కొంత రిజర్వేషన్ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో టాక్సిక్ లాంటి బోల్డ్ యాక్షన్ డ్రామా ఎంతవరకు కనెక్ట్ అవుతుందో అనేది ఆసక్తికర ప్రశ్నగా మారింది. ఇదే సమయంలో, కియారా అద్వానీ కెరీర్ లో ఈ సినిమా కీలక మలుపుగా భావించవచ్చు. ఇప్పటి వరకు గ్లామరస్, రొమాంటిక్, కమర్షియల్ రోల్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఈసారి మరింత బోల్డ్, ఇంటెన్స్ పాత్రను ఎంచుకోవడం ఒక రిస్కీ స్టెప్‌గా కనిపిస్తోంది. ఇది ఆమెను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అదే సమయంలో ఇమేజ్‌పై ప్రభావం చూపే అవకాశాన్ని కూడా విస్మరించలేం. ముఖ్యంగా సీన్ లెంగ్త్ లేదా ప్రెజెంటేషన్‌పై వచ్చిన తాజా గాసిప్‌లు, ఆమె కెరీర్ స్ట్రాటజీపై కొత్త చర్చలకు దారితీశాయి. ఈ సినిమాలో తాను నటించిన బోల్డ్ సీన్స్ ను ట్రిమ్ చేయాలని కృతి మేకర్స్ ను కోరినట్టు తెలుస్తోంది. షూటింగ్ టైమ్ లో ఈ సీన్స్ తన అనుమతితోనే జరిగినప్పటికీ, ఇప్పుడు ఫైనల్ అవుట్‌పుట్ చూశాక కృతికి ఇబ్బందిగా అనిపించి, తన డెసిషన్ ను మార్చుకున్నారని, అందుకే ఆ సీన్స్ ను సినిమాలో నుంచి తొలగించాలని డైరెక్టర్ ను సంప్రదించినట్టు తెలుస్తోంది. సాధారణంగా సినిమా షూట్ సమయంలో నటీనటులకు స్క్రిప్ట్, సీన్ బ్లాకింగ్, కెమెరా ట్రీట్‌మెంట్ గురించి ముందుగానే అవగాహన ఉంటుంది.

## వారణాసి కోసం జర్మనీలో మహేశ్‌బాబు

రాజమౌళి – మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న 'వారణాసి' కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం మహేశ్ బాబు జర్మనీలోని బ్లాక్ ఫారెస్ట్ లో ఉన్నారు. అక్కడ ఆయన ఫిట్‌నెస్, వెల్‌నెస్ నిపుణులు డాక్టర్ హ్యారీ కోనిగ్ పర్యవేక్షణలో కఠినమైన శిక్షణ పొందుతున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను మహేశ్ స్వయంగా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ట్రెక్కింగ్‌లో ట్రైనింగ్ తీసుకుంటూ వారణాసి కోసం సిద్ధమవుతున్నట్లు క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గ్లోబల్ ప్రేక్షకులను ఆకర్షించడమే లక్ష్యంగా రాజమౌళి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'వారణాసి' సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతోపాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది. 'వారణాసి' కథ కూడా పలు దేశాలతో ముడిపడినది కావడం, కథానాయకుడు ప్రపంచాన్ని చుట్టే సాహసికుడు కావడంతో... మరిన్ని కొత్త దేశాలకు, కొత్త మార్కెట్లకీ ఈ సినిమాని తీసుకెళ్లాలనే ప్రణాళికలు రచిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.






## పృథ్వీరాజన్ సుకుమారన్...ఐ నోబడీ

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, టాలెంటెడ్ నటి పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఐ, నోబడీ.. 'రోషాక్' వంటి ప్రయోగాత్మక చిత్రంతో మెప్పించిన దర్శకుడు నిసామ్ బషీర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే, సినిమా కథాంశం ఒక వ్యక్తి తన అస్తిత్వం కోసం చేసే పోరాటం లేదా రహస్యం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఒక సాధారణ ఉద్యోగి అనుకోకుండా కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ ప్రమాదం నుండి తనను తాను కాపాడుకుంటూనే, తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశంగా కనిపిస్తోంది. ఇందులో పృథ్వీరాజ్ సరికొత్త లుక్, పార్వతి నటన సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ప్రతి సన్నివేశాన్ని తన మ్యూజిక్‌తో ఆయన ఎంతో ఉత్కంఠభరితంగా మలిచారు.

## ఆధ్యాత్మిక రహస్యాల చుట్టూ తిరిగే 'అగధ'

ఆధ్యాత్మిక రహస్యాలు ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తూనే ఉంటాయి .. ఆశ్చర్యాన్ని రేకెత్తిస్తూనే ఉంటాయి. దైవిక శక్తులు .. అవి చూపించే ప్రభావం చుట్టూ ఈ తరహా కథలు నడుస్తూ ఉంటాయి. ఇలాంటి కథలు గతంలో ఎమ్మెస్ రాజు బ్యానర్లో రూపొందాయి. కథాకథనాల పరంగా అలరిస్తూ, బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాలను నమోదు చేశాయి. అలాంటి ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'అగధ'. టైటిల్ తో .. ఆ టైటిల్ ను డిజైన్ చేసిన తీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన సినిమా ఇది. సీనియర్ నటి మంజుల మనవరాలు .. వనిత విజయ్ కుమార్ కూతురు 'జోవిక' ఈ సినిమాలో ప్రధానమైన పాత్రను పోషించింది. రీసెంటుగా వదిలిన ఆమె పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఉల్కా గుప్తా .. కామాక్షి భాస్కర్ల పోస్టర్లు కూడా ఈ సినిమాపై అంచనాలు పెంచాయని చెప్పాలి. ఆదివరహా బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమా, ప్రస్తుతం పోస్టు ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఆధ్యాత్మిక రహస్యాలు .. దైవిక శక్తుల చుట్టూ తిరిగే కథ ఇది. అందువలన గ్రాఫిక్స్ కి ఎక్కువ అవకాశం ఉన్న కంటెంట్ ఇది. సినిమా నిడివిలో 45 నిమిషాల పాటు గ్రాఫిక్స్ ఉంటాయని చెబుతుండటం ఆడియన్స్ లో మరింత ఉత్కంఠను పెంచుతోంది. 85 రోజుల పాటు షూటింగు జరుపుకున్న ఈ సినిమా, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు .. తమిళ .. మలయాళ .. కన్నడ .. హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ సినిమా, సంచలనాన్ని సృష్టించడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.



Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888